ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

నల్లగొండ

5 | బుధవారం 13 ఆగస్టు 2025

గరిష్ఠం 29.5
కనిష్ఠం 22.0

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	589.50 (310.5510)	1,86,380	1,86,380
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.22 (4.0)	9,692	13,088
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.062	1,82,656	2,20,121

చికెన్ ధరలు | లైవ్ : రూ.117 | డ్రెస్ : రూ.170 | స్కిన్‌లెస్ : రూ.196



నాగార్జునసాగర్ 18 గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు



కేతేపల్లి మండలంలో మూసీ నీటిని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్



వేములపల్లి మండలంలో అలుగుపోస్తున్న ఆమనగల్ చెరువు

జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. నాగార్జునసాగర్ ఇప్పటికే పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోగా ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో ప్రాజెక్టు 18 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ గరిష్ఠ నీటిమట్టానికి చేరగా, ఎగువ నుంచి వరద వస్తుండటంతో ప్రాజెక్టు నాలుగు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. డిండి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 36 అడుగులు కాగా, 29 అడుగుల మేర నీరు చేరి జలకళను సంతరించుకుంది. 7

రైతులకు నీళ్లివ్వడంపై
మంత్రులకు చిత్తశుద్ధి లేదు

- వందల టీఎంసీలను సముద్రం పాల్జేస్తున్నారు
- గెస్ట్‌హౌస్‌ను క్యాంప్ ఆఫీస్‌గా మార్చడం దురదృష్టకరం
- మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి


ఉదయసముద్రం రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, తదితరులు

నల్లగొండ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్ల ఇవ్వడంపై ఉన్న ఆత్రుత జిల్లా రైతాంగంపై లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఉదయ సముద్రం ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జుసాగర్ ప్రాజెక్టుకు పెద్ద మొత్తంలో వరద నీరు వస్తుంటే ఆ నీటితో చెరువు లు, కుంటలు నింపకుండా వందలాది టీఎంసీలు సము ద్రం పాల్జేస్తున్నారని దీనికి ఇద్దరు మంత్రులే కారణమన్నారు. జిల్లాలో సాగునీరు లేక పంటలు ఎండి పోతున్నాయని, ఏఎమ్మార్పీ కింద చివరి ఆయకట్టుకు సాగునీ రు అందడం లేదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీ 15 రోజులకు సమీక్ష నిర్వహించేవారమని, ప్రతీ చెరువులో ఎప్పుడూ నీరు నిల్వ ఉంచేవారమన్నారు. ఏఎమ్మార్పీ ఎత్తిపోతల పథకం కింద డీ-25, 26, 29, 31, 39, 40 డిస్ట్రిబ్యూటర్‌ల కింద 60వేల ఎకరాలకు నీళ్ల అందించిన ఘనత తమ ప్రభుత్వానిది అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కోసం రైతులు ధర్నా చేస్తున్నారని, ధర్నా చేస్తున్న రైతులపై కే సులు పెడుతున్నారని ఆరోపించారు. ఉదయ సముద్రం రిజర్వాయర్‌ను సాగర్ నీటితో నింపడం లేదని, ఇద్దరు మంత్రులు అసమర్థులేనని, నీళ్ల ఇవ్వలేని దద్దమ్మలన్నారు. కృష్ణానది జలకళను సంతరించుకున్నా, చెరువులు ఎందుకు ఎండిపోతున్నాయని ప్రశ్నించారు. గత ఏడాది కూడా పంటలు ఎండబెట్టారని, తక్షణమే నీళ్ల ఇవ్వాలని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలోని గెస్ట్‌హౌస్‌ను మంత్రి వెంకట్‌రెడ్డి తన క్యాంప్ ఆఫీస్‌గా మార్చుకోవడం దురదృష్టకరమన్నారు. ఎస్ఎల్‌బీసీ కూలిపోవడానికి క్షుద్ర పూజలు చేశారని కోమటిరెడ్డి వ్యాఖ్యానించడం తగదని, ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్‌యాదవ్, మాలే శరణ్యారెడ్డి, నిరంజన్‌వలీ, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, అయితగోని యాదయ్య, దేప వెంకట్‌రెడ్డి, తుమ్మల లింగస్వామి, బక్క పిచ్చయ్య, కంచనపల్లి రవీందర్‌రావు, సింగం రాంమోహన్, నల్లగాటి ప్రసన్నరాజ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 7

గొర్రెల స్కామా!
అదెక్కడ?



- ఉమ్మడి జిల్లాలో మూలాలు ఉన్నాయంటూ అప్పట్లో ఈడీ ఆరా
- కుండబద్దలు కొట్టినట్లు చెప్పిన కాగ్ నివేదిక
- రూ.18కోట్ల బిల్లును పెండింగ్‌లో పెట్టిన అధికారులు
- తాజాగా రూ.6కోట్ల బిల్లులను చెల్లించిన యంత్రాంగం
- అధికారుల తీరు స్వరత్రా చర్చనీయాంశం

గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో గొర్రె ల స్కామ్ బయటపడింది. నిబంధనలకు విరుద్ధంగా దళారుల నుంచే అధిక మొత్తం లో గొర్రెల యూనిట్లు కొనుగోలు చేయ డం, వాటిని రీసైక్లింగ్ చేయడంతోపాటు నకిలీ ఇన్‌వాయిస్‌లను సృష్టించిన విష యం వెలుగులోకి వచ్చింది. దీంతో రూ.18 కోట్ల బిల్లుల చెల్లింపులు నిలిచాయి. కాగా, రెండు నెలల క్రితం గుట్టుచప్పుడు కాకుం డా పశుసంవర్ధకశాఖ అధికారులు రూ.6 కోట్ల బిల్లులు చెల్లించడం తాజాగా వెలుగుచూసింది. ఇదిలా ఉంటే ఈడీ, ఏసీబీ విచారించిన గొర్రెల పథకంలో అసలు అక్రమాలే లేవని పశుసంవర్ధకశాఖ అధికారు లు క్లీన్‌చిట్ ఇస్తుండటం చర్చనీయాంశమైంది.

– (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

గత ప్రభుత్వం 2017 నుంచి గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టగా అప్పట్లో ఈ పథకంపై పలు ఆరోపణలు వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి చోటు చేసుకుందన్న ఆరోపణల నేపథ్యంలో ఆ మూలాలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నట్టు అప్పట్లో ఈడీ సైతం ఆరా తీసి విచారణ నిర్వహించింది. కేంద్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ సమాచారం అడగటంతో పాటు 2024, జూన్ 14న మూడు జిల్లాల కలెక్టర్లకు కూడా లేఖలు రాశారు. దీంతో అప్పట్లో అక్రమణలు ఒక్కోటిగా వెలుగులోకి వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో ఎన్ని యూనిట్లు కొనుగోలు చేశారు? ఎన్ని పంపిణీ చేశారు? లబ్ధిదారులు ఎవరు? ఎన్ని కోట్ల బిల్లులు చెల్లించారు? అనే వివరాలు తీసుకున్నారు. ఆ ఫైల్ రాష్ట్ర ప్రభుత్వానికి అటూ నుంచి ఈడీకి కూడా చేరినట్లు అప్పట్లో చర్చ సాగింది. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక్కొక్కరి నుంచి కేవలం 10 నుంచి 12 యూనిట్లు గొర్రెలు మాత్రమే కొనుగోలు చేయాలి. కానీ పశుసంవర్ధకశాఖతో పాటు డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులు ఏపీ రాష్ట్రంలోని కర్నూల్, ప్రకాశం జిల్లాతో పాటు కర్నాటక రాష్ట్రంలోని బీదర్‌లో దళారుల నుంచి 150 నుంచి 200 యూనిట్ల గొర్రెలు కొనుగోలు చేశారు. కేవలం 20 మంది దళారుల నుంచి 1,130 యూని ట్లు అంటే 23,730 గొర్రెలు కొనుగోలు చేసి అధికారులు అడ్డంగా దొరికిపోయారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర స్థాయి నుంచి ఓ అధికారి జిల్లా అధికారులకు ఫోన్ చేసి ఫలానా సంస్థ, వ్యక్తుల నుంచి గొర్రెలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడంతో ఈ వ్యవహారం సాగినట్టు సమాచారం.

పెండింగ్ బిల్లులు తాజాగా చెల్లింపు

అక్రమంగా కొనుగోలు చేసిన గొర్రెలకు సంబంధించి రూ.18కోట్ల బిల్లు చెల్లించేందుకు అధికారులు అప్పట్లో దొడ్డిదారిన సమాయత్తమైన నేపథ్యంలో ఆరోపణల నేపథ్యంలో బ్రేక్ పడింది. అయితే నెలల తరబడి బిల్లులను నిలిపిన అధికారులు రెండు నెలల క్రితం రూ.6కోట్లు చెల్లింపులు చేసినట్లు సమాచారం. వారంతా దళారులు కాదని, గొర్రెల యజమానులు అయినందున బిల్లులను చెల్లించామని అధికారులు నివేదిక రూపొందించారు. పశుసంవర్ధకశాఖ అధికారులు ఏకంగా 90శాతం బిల్లులు రూ.6కోట్లు చెల్లించినట్లు చెబుతుండగా, మిగతా డబ్బుల గురించి మాత్రం అధికారుల నుంచి స్పందన లేదు. గతంలో పలు మార్లు రూ.18కోట్ల బిల్లుల ఫైల్‌ను తిప్పి పంపగా, తాజాగా ఏ విధంగా చెల్లింపులు చేశారనే దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత రెండు వారాలుగా..

– మిగతా 8వ పేజీలో...

సమర్థంగా విధులు నిర్వహించాలి


జెండా ఊపి మహిళా బ్లూకోట్స్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): సమాజంలో జరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని మహిళా పోలీస్ సిబ్బంది పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకొని సమర్థంగా విధులు నిర్వహించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బ్లూకోట్స్ విధులను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా పోలీస్ సిబ్బంది పోలీస్‌స్టేషన్లలో రిసెప్షన్, రికార్డు వర్క్స్‌కే పరిమితం కాకుండా అన్ని రకాల విధులు నిర్వహించాలన్నారు. క్రైం, నేరపరిశోధనతో పాటు బందోబస్తులాంటి విధులు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో బాధితులకు భరోసా కల్పించేలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీ శివరాంరెడ్డి, ఏఆర్‌డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ రాము, టూటౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్ఐ సూర్యప్పనాయుడు, సంతోష్, శ్రీను, మహిళా ఎస్ఐ శ్రావణి, విజయబాయి, తదితరులు పాల్గొన్నారు.

మంగళగౌరిగా ఎల్లమ్మ దర్శనం


మంగళగౌరి అలంకారంలో అమ్మవారు

కనగల్, ఆగస్టు 12: (ఆంధ్రజ్యోతి) మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా అమ్మవారు మంగళగౌరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి ముఖ్య అర్చకులు మల్లాచారి, శ్రవణాచార్యులు చంద్రహారతి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ప్రదక్షిణ చేశారు. ఆలయంలో కుంకుమ అభిషేక పూజల్లో పాల్గొని అమ్మవారికి చీరసారె ఒడి బియ్యం బోనం నైవేద్యాలను సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. అమ్మవారిని మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ దంపతులు, ఎస్ఐ రాజీవ్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి


సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నల్లగొండ రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): రానున్న 72గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అధికారులు, సిబ్బంది, ప్రజలు రానున్న 72గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి వీలు లేదన్నారు. అన్ని శాఖల్లో సెలవులన్నింటినీ రద్దు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తించి అక్కడి నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి తాగునీరు, వసతి, భోజనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు వారి వద్ద ఉండే విపత్తు నిర్వహణ నిధులను వినియోగించాలని, ప్రజలకు సహాయం చేయడానికి వెనుకాడవద్దన్నారు. భారీ వర్షాలతో విద్యుత్ అంతరాయం ఏర్పడినా, ట్రాన్స్‌ఫార్మర్స్, లైన్లు పనిచేయకపోయినా తక్షణమే పునరుద్ధరించేలా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా తాగునీటిశాఖ పర్యవేక్షణ చేయాలన్నారు. పొంగి ప్రవహించే వాగులు, వంకలు, లోలెవెల్ బ్రిడ్జిల వద్ద పోలీసులతో భద్రత ఏర్పాటుచేయాలన్నారు. తెగే ఆస్కారం ఉన్న చెరువులు, కుంటలను ముందే గుర్తించి పటిష్టం చేయాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్అండ్‌బీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీజీపీ జితేందర్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా నుంచి కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ్‌అమిత్, దేవరకొండ ఏసీపీ మౌనిక, తదితరులు హాజరయ్యారు.

సహజ పద్ధతుల్లో వ్యవసాయం ఆరోగ్యకరం


గుండ్రాంపల్లిలో ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

జేడీఏ శ్రవణ్‌కుమార్

చిట్యాలరూరల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): యూరియా, డీఏపీ, పురుగు మందులు అధికంగా వినియోగించకుండా సహజ పద్ధతుల్లో సాగుచేయడం ఆరోగ్యకరమని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండ్రాంపల్లి రైతువేదికలో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. అనంతరం స్థానిక పీఏసీఎస్‌లో యూరియా, ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. కార్యాలయంలోని రిజిస్టర్‌ను, బిల్లుబుక్కును తనిఖీ చేశారు. డీసీసీబీ వైస్‌చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ, అధికంగా పురుగు మందులు వాడితే భూమి విషతుల్యమం అవ్వడమేగాక భూసారం తగ్గుతుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయానికి మొగ్గు చూపాలన్నారు. రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేయాలన్నారు. అందుకు ఈ నెల 13తో గడువు ముగుస్తుందన్నారు. రైతువేదికలో ఏఈవోలు అందుబాటులో ఉంటారని, వివరాలు అడిగి తెలుసుకుని దరఖాస్తు చేయాలని సూచించారు. పీఏసీఎస్ కేంద్రాల్లో రైతులకు విక్రయించే యూరియా, ఎరువుల విక్రయాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో, ఈపీవోఎస్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎరువుల కొరత ఉందనే ప్రచారంతో ఆందోళన చెందవద్దని, అవసరమైన మేరకు సరఫరా చేస్తామన్నారు. భూ విస్తీర్ణం ప్రకారం రైతులకు యూరియాను, ఎరువులు ఇవ్వాలని, అదనంగా ఇవ్వొద్దని సూచించారు. ఆయన వెంట గుండ్రాంపల్లి పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఆవుల నాగరాజు యాదవ్, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, పీఏసీఎస్ సీఈవో దంటిక రాజమల్లయ్య, ఏఈవోలు వీణాకుమారి, కృష్ణకుమారి, తదితరులు ఉన్నారు.

ఆ తల్లికి 20 ఏళ్ల జైలు

- మైనర్ కుమార్తెకు బలవంతపు పెళ్లి యత్నం
- ఆమెపై దాడి, అసభ్యకర వీడియోల చిత్రీకరణ
- కాసేపట్లో తుది తీర్పు.. మొదటి నిందితుడు పరార్

14

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీపీవో వెంకయ్య

డీపీవో వెంకయ్య

మునుగోడు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఉత్తమ బోధన అందించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి వెంకయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీచేశారు. మధ్యాహ్న భోజనం, తరగతి గదులు, పరిసరాల శుభ్రతను పరిశీలించి మాట్లాడారు. మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం వడ్డించాలన్నారు. పూర్వ విద్యార్థి పల్లెర్ల శ్రీకాంత్ సహకారంతో తరగతి గదుల్లో బొమ్మలు వేయించాడాన్ని అభినందించారు. ఆయన వెంట ఎంపీడీవో విజయ్ భాస్కర్, ఎంపీవో మహ్మద్ అథర్ పర్వేజ్, హెచ్ఎం భిక్షంగౌడ్, ఉన్నారు.

రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

నల్లగొండ రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు బీజేపీపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉదన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించకుండా బీజేపీకి తలొగ్గారని విమర్శించారు. బీహార్‌లో పెద్ద మొత్తంలో నకిలీ ఓటర్లను సృష్టించి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు. బీసీల రిజర్వేషన్లను రద్దు చేయాలనే బీజేపీ యత్నాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు కొండా వెంకన్న, నలపరాజు సైదులు, కొండ అనురాధ, పోలే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడిందంటే సెలవే



మోకాళ్లోతు నీటిలో నడుస్తున్న విద్యార్థిని, ఆమె తల్లి

అర్వపల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని కస్తూర్బాగాంధీ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆందోళన చెందుతున్నారు. 15 ఏళ్ల కిందట కస్తూర్బా పాఠశాలను నీటికుంటలోనే నిర్మించడం భారీ వర్షాలకు ఆవరణ మొత్తం మోకాళ్లల్లోతు నీరు చేరుతోంది. దీంతో పాఠశాలకు సెలవులు ఇస్తుంటారు. తాజాగా సోమవారం కురిసిన వర్షానికి నీరు చేరడంతో విద్యార్థినులను తల్లిదండ్రులు ఇళ్లకు తీసుకెళ్లారు. విషసర్పాలు, ఇతర క్రిమికీటకాలు ఆవరణలోకి వస్తుండటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.

భారీ వర్షం వస్తే సెలవు



పిల్లలను తీసుకెళ్లేందుకు వచ్చిన తల్లిదండ్రులు

అర్వపల్లి కస్తూర్బా పాఠశాలలో ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే 240 మంది విద్యార్థులు ఉన్నారు. ఒకే ఆవరణలో పాఠశాల, హాస్టల్ ఉన్నాయి. ఈ నెల 6, 7వ తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు పాఠశాలకు సెలవు ప్రకటించారు. ఈ నెల 12వ తేదీన తిరిగి రావాలని విద్యార్థులను వారి ఇంటికి పంపించారు. సోమవారం 50 మంది విద్యార్థినులు పాఠశాలకు వచ్చారు. రాత్రికి రాత్రి వర్షానికి పాఠశాల చుట్టూ నీరు చేరడంతో బాలికలు భయాందోళనకు గురయ్యారు. మంగళవారం ఉదయం పాఠశాల మునిగిపోతుందంటూ కొంతమంది విద్యార్థినులు తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఏడుచుకుంటూ కన్నీరుపెట్టుకున్నారు. దీంతో మంగళవారం తెల్లవారుజామున పాఠశాలకు చేరుకున్నారు. ఆవరణలో మోకాళ్లోతు నీరు నిల్వ ఉండటంతో కొందరు తమ పిల్లలను ఎత్తుకుని బయటకు తీసుకెళ్లారు. మరికొందరిని డీఈవో అశోక్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో గోపి, ఎస్ఐ సైదులు, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినులను ట్రాక్టర్‌లో పాఠశాల బయటికి తరలించి తల్లిదండ్రులకు అప్పగించారు.

నీరు చేరడంతో భయమేసింది

ఒక్కసారిగా పాఠశాల చుట్టూ వర్షం నీరు చేరడంతో భయమేసింది. రాత్రి బిక్కుబిక్కుమంటూ గడిపాం. ప్రతి ఏడాది వర్షాలు వచ్చినప్పుడల్లా ఈ విధంగానే ఇబ్బందులు పడుతున్నాం. విషపురుగులు వస్తాయని భయమేస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే పరిష్కరించాలి

పూజ, కస్తూర్బా పాఠశాల, విద్యార్థిని

శాశ్వత పరిష్కారం చూపాలి



వర్షాలు వచ్చినప్పుడల్లా నీరు పాఠశాల ఆవరణలోకి చేరి చెరువును తలపిస్తోంది. పాఠశాల్లోకి నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలి. నీటిలోనే విద్యార్థినులు పాఠశాలకు వచ్చారు. వారంతా భయాందోళన చెందుతున్నారు.

నాగరాణి, పాఠశాల ఎస్‌వో

ఢిల్లీలోని పంద్రాగస్టు వేడుకలకు

కోదాడ తేజ విద్యార్థులకు ఆహ్వానం



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి

కోదాడ రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే పంద్రాగస్టు వేడుకలకు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం తేజ విద్యాలయం విద్యార్థులకు ఆహ్వానం అందినట్లు ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య సంబురాలను పురస్కరించుకుని రక్షణశాఖ మూడు అంశాలపై దేశవ్యాప్తంగా జూన్ 15 నుంచి జూలై 31వరకు క్విజ్ పోటీలను నిర్వహించింది. దేశ నిర్మాణంలో మహిళల పాత్ర, సరిహద్దుల్లో సైనికుల పాత్ర, జాతీయ భద్రతలో స్వయం స్వావలంబన ఆవిష్కరణ అనే అంశాల మీద పోటీలు నిర్వహించారన్నారు. ఆయా పోటీల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి పంద్రాగస్టు వేడుకలకు ఆహ్వానం పంపించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 2,15,076 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా, అత్యుత్తమ ప్రతిభ చూపిన 200 మందిని రక్షణ శాఖ ఎంపిక చేసి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించిందన్నారు. తమ పాఠశాల నుంచి 182 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 15 మందికి ఆహ్వానం అందిందన్నారు. ఈ మేరకు మంగళవారం విద్యార్థులను అభినందించారు.

లైంగికదాడి కేసులో 20 ఏళ్ల కఠినకారాగార శిక్ష

- రూ.25 వేల జరిమానా
- రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని తీర్పు

నల్లగొండ క్రైం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : బాలికపై లైంగికదాడి చేసిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠినకారాగార జైలుశిక్ష, రూ.25వేల జరిమానా విధిస్తూ నల్లగొండ న్యాయస్థానం తీర్పునిచ్చింది. మంగళవారం నల్లగొండ జిల్లా రెండో అదనపు జిల్లా జడ్జి, ఎస్సీ, ఎస్టీ కోర్టు, అత్యాచారం, పోక్సో కేసుల ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి ఎన్.రోజారమణి ఈ మేరకు తీర్పు ప్రకటించారు. కేసు వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన వీరంశెట్టి సాంబశివ ఒక బాలికపై అత్యాచారం చేయడంతో ఆమె 2018లో ఫిర్యాదు చేసింది. ఆమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి కోర్టుకు సమర్పించారు. విచారణ అనంతరం కోర్టు సాంబశివకు 20ఏళ్ల కఠినకారాగార జైలుశిక్ష, రూ.25వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. అదేవిధంగా బాధితురాలికి జిల్లా న్యాయసేవాసహకార సంస్థ ద్వారా రూ.10లక్షల నష్టపరిహారాన్ని త్వరగా చెల్లించాలని సూచించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్‌కుమార్, విచారణ అధికారులు ఎస్ఐ జె.శివకుమార్, మిర్యాలగూడ రూరల్ సీఐ జె.రవీందర్, ప్రస్తుత సీఐ పీఎన్‌డీప్రసాద్, ప్రస్తుత ఎస్ఐ వీ.శేఖర్, సీడీవో బొమ్మగాని సత్యనారాయణ, భరోసా లీగల్ సెల్ అధికారి కల్పన తదితరులను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అభినందించారు.

మరో కేసులో పదేళ్ల జైలు

మర్రిగూడ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలో ఓ గ్రామానికి చెందిన బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నేరస్తుడికి 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ జిల్లా కోర్టు న్యాయమూర్తి రోజారమణి మంగళవారం తీర్పు వెల్లడించారు. సీఐ దూది రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిగూడ మండలంలో ఓ గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలికపై 2016 ఆగస్టు 22న అదే గ్రామానికి చెందిన పోలె నరేష్ లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. అయినా బాలిక భయపడకుండా తల్లికి జరిగిన విషయం తెలిపింది. వెంటనే ఆమె మర్రిగూడ పోలీసులకు ఫిర్యాదుచేసింది. అప్పటి ఎస్ఐ బలరాం కేసు నమోదు చేయగా నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాల గంగిరెడ్డి కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. మంగళవారం ప్రస్తుత నాంపల్లి సీఐ దూది రాజు సాక్ష్యాధారాలను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా జడ్జి రోజారమణి కేసు పూర్వాపరాలను పరిశీలించి పోలే నరేష్‌ను దోషిగా నిర్ధారిస్తూ 10 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేఏల జరిమానాలను విధిస్తూ తీర్పు వెల్లడించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చినట్లు సీఐ దూది రాజు తెలిపారు. అదేవిధంగా బాలికకు ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల పరిహారం అందేలా చూడాలని ఉన్నతాధికారులను ఆమె ఆదేశించారని సీఐ దూది రాజు తెలిపారు.

కారు డ్రైవర్‌కు ఆరు నెలల జైలుశిక్ష

కట్టంగూరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): అజాగ్రత్తగా కారు నడిపి ఓ మహిళ మృతికి కారణమైన డ్రైవర్‌కు 6నెలల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ నకిరేకల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ ఆరీఫ్ మంగళవారం తీర్పునిచ్చారు. కట్టంగూరు ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం 2015 మార్చి 18న శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి చెందిన బట్ట సుమన్‌తో పాటు అదే గ్రామానికి చెందిన వారి బంధువైన మందుల పరిమళ(20) వారిద్దరూ కట్టంగూరు మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో జరిగిన శుభకార్యానికి వెళ్లి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వస్తున్నారు. అయిటిపాముల గ్రామ శివారులోని చెర్వుఅన్నారం క్రాస్ రోడ్డు వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న ఏపీ20ఏఎన్8210 నెంబర్ కారు డ్రైవర్ అంగోతు కిషోర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. బైక్ నడుపుతున్న సుమన్ కాలు విరగగా బైకు వెనకాల కూర్చున్న పరిమళ తలకు బలమైన గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందింది. సుమన్ తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ విజయ్‌ప్రకాష్ కేసు నమోదు చేసి పరిశోధన అనంతరం చార్జిషీటును కోర్టులో దాఖలుచేశారు. కేసు విచారణ అనంతరం మంగళవారం నేరస్తుడైన అంగోతు కిషోర్‌కు ఆరు నెలల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ నకిరేకల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

పరిమాణం, రుచీ తక్కువే

- శ్రావణమాసంలో కొబ్బరికి డిమాండ్
- ఒక్కోకాయ ధర రూ.35
- దరకు తగ్గట్టుగా కనిపించని కాయలు



సైజు తక్కువ కొబ్బరికాయలు

మోత్కూరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : వరుస పండుగలు, శ్రావణ మాసం కావడంతో నిత్యకైంకర్యాలు, పూజలతో కొబ్బరికాయలకు డిమాండ్ పెరిగింది. దీంతో ధరలు కూడా పెరిగాయి. అయితే గతంలో కాయలు పెద్దగా ఉండేవి. కొబ్బరి కూడా రుచిగా ఉండేది. ఇప్పుడు వస్తున్న కొబ్బరికాయలు నాసిరకంగా, చిన్నవిగా ఉంటున్నాయి. సుమారు రెండు మాసాల క్రితం వరకు ఒక్కోకాయ రూ.20 ఉండగా ఇప్పుడు రూ.35కు పెరిగింది. కొబ్బరికాయలు ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతుంటాయి. ఈ మాసంలో అవసరానికి సరిపోయేంత రావడం లేదంటున్నారు. దీంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. గతంలో చాలా రోజులు ఉండేవి, ఇప్పుడు ఐదారు రోజులకన్నా ఎక్కువగా నిల్వ ఉండటం లేదని, కాయ చెడిపోతుందని చెబుతున్నారు. నాసిరకం కాయలు కావడంతో రుచిలోనూ తేడా ఉందంటున్నారు. మున్ముందు స్వాతంత్ర్య దినోత్సవం, వినాయక చవితి పండుగ రానుండటంతో కొబ్బరికాయల ధర మరింత పెరుగవచ్చని వ్యాపారులు చెబుతున్నారు.

పెరిగిన కొండుకొబ్బరి, నూనె ధరలు





నెలన్నర రోజుల్లోనే కొబ్బరి నూనెలు, ఎండు కొబ్బరి(కుడుకలు) ధరలు బాగా పెరిగాయి. గతంలో గతంలో 100 ఎంఎల్ కొబ్బరి నూనె బాటిల్ రూ.45 ఉండగా ఇప్పుడు రూ.65కు, 175 ఎంఎల్ నూనె బాటిల్ రూ.65 ఉండగా ఇప్పుడు రూ.115కు, 500 ఎంఎల్ కొబ్బరి నూనె డబ్బా రూ.190 ఉండగా ఇప్పుడు రూ.285కు పెరిగింది. ఎండు కొబ్బరి (కుడుకలు) నెలన్నర క్రితం కిలో రూ.240 నుంచి రూ.250 వరకు ఉండగా ఇప్పుడు రూ.365కు పెరిగాయి. కొబ్బరి నూనె ధర పెరగడంతో తలకు నూనె రాసుకుందామంటే కొనలేని పరిస్థితి ఉందంటున్నారు. శ్రావణ మాసం నుంచి మంచి రోజులు ఉంటాయి. ఆడబిడ్డలకు తల్లిగారింటి వారు బియ్యం పోస్తారు. శుభకార్యాలు కూడా ఎక్కువగా జరుగుతాయి. బంధువులకు నూతన వస్త్రాలు పెట్టేప్పుడు చేతిలో కుడుకలు పెట్టడం సాంప్రదాయం. అందుకు కుడుకలు ఎక్కువగా అవసరముంటాయి. కుడుకల ధరలు పెరగడంతో ఆడబిడ్డలకు బియ్యం పొయ్యాలంటే అయ్యే ఖర్చును చూసి ఆందోళన చెందుతున్నారు. కొబ్బరికాయలు, నూనెలు, కుడుకల ధరలు ఎందుకు ఇంతగా పెరుగుతున్నాయన్న దానికి వ్యాపారులు ఖచ్చితమైన సమాధానం చెప్పలేకపోతున్నారు.

చీర కొంగు బైక్ చక్రాల్లో చిక్కి వృద్ధురాలు మృతి



సాయమ్మ(ఫైల్)

చౌటుప్పల్ రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : కదులుతున్న ద్విచక్రవాహనం చక్రాల కింద చీరకొంగు చుట్టుకుని కిందపడి వృద్ధురాలు మృతి చెందింది. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బోయ భిక్షం, తల్లి బోయ సాయమ్మ(70) ఈ నెల 10న చిన్నకొండూరులో బంధువుల అంత్యక్రియలకు వెళ్లి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తోంది. చౌటుప్పల్ పట్టణ శివారు జాతీయ రహదారిపైన సాయమ్మ ద్విచక్రవాహనం చక్రాల కింద చీర కొంగు చుట్టుకుంది. దీంతో తల్లి, కుమారుడు కిందపడి గాయపడ్డారు. తీవ్రంగా గాయపడ్డ సాయమ్మను హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి ఆమె మృతి చెందింది. ఈ మేరకు భిక్షం భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ..

కోదాడ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి):సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండలం సీత్లాతండా గ్రామానికి చెందిన ఇస్లావత్ వీరు(45) కోదాడకు పని నిమిత్తం బయలుదేరారు. ఈ క్రమంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై కమ్మగూడెం రోడ్డు సమీపంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందాడు. అతడి భార్య శ్రీనిధి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వీరుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.



దత్తప్పగూడెంలో అదుపు తప్పి రోడ్డు పక్క చెట్లలోకి వెళ్లిన ప్రైవేట్ స్కూల్ బస్సు

అదుపు తప్పిన ప్రైవేట్ స్కూల్ బస్సు

మోత్కూరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో ప్రైవేట్ స్కూల్ బస్సు అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాలేదు. మోత్కూరు పట్టణానికి చెందిన సేయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలకు చెందిన బస్సు మంగళవారం సాయంత్రం విద్యార్థులను గ్రామాలకు తీసుకెళ్తుంది. ఈ క్రమంలో మండలంలోని దత్తప్పగూడెం సమీపంలో అదుపుతప్పి బీటీ రోడ్డు దిగి గుంతలో ఇరుక్కుపోయింది. బస్సులో సుమారు 35 మంది విద్యార్థులు ఉండగా ఒక్కసారిగా బస్సు రోడ్డు దిగడంతో విద్యార్థులు భయంతో కేకలు వేశారు. సమీపంలో గ్రామస్థులు అక్కడకు చేరుకుని వారిని బయటకు దించారు. డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ బస్సు నడపడంతో అదుపుతప్పి కొందరు ఆరోపిస్తుండగా, బైక్‌పై వెళుతున్న వ్యక్తి ఎదురుగా రావడంతో అతడిని తప్పించే ప్రయత్నంలో బస్సు అదుపుతప్పి రోడ్డు దిగిందని యాజమాన్యం చెబుతోంది. సంఘటన జరిగిన వెంటనే పాఠశాల యాజమాన్యం అక్కడకు చేరుకుని మరో బస్సు తెప్పించి విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్పించింది.

స్టీమ్‌పైప్ పేలి కార్మికుడి మృతి





సదానందం(ఫైల్‌ఫొటో), భువనగిరిలో సదానందం కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్ / భువనగిరి టౌన్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో మంగళవారం ఉదయం జరిగిన ప్రమాదంలో కార్మికుడు మృతిచెందాడు. కంపెనీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, ఏసీపీ శ్రీనివాస్‌నాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆలేరు మండలానికి చెందిన మునిగంటి సదానందం(50) 25 ఏళ్లుగా ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో విధులు నిర్వర్తిస్తున్నాడు. మంగళవారం ఉదయం 7-30 గంటలకు ప్లాంట్ బయట స్టీమ్ వద్ద విధులు నిర్వహిస్తున్న క్రమంలో, స్టీమ్ పైపేలి రాడ్ తలకు బలంగా తగిలింది. తీవ్రంగా గాయపడిన సదానందను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందాడని భువనగిరి ఏరియా ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. సదానందానికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా కంపెనీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కంపెనీలో ఎలాంటి పేలుడు సంభవించలేదని అన్నారు. మృతిచెందిన సదానందం కటుంబానికి రూ. 1.20కోట్ల పరిహారం యాజమాన్యం అందజేస్తామని ఒప్పుకున్నట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. బాధిత కుటుంబంలో ఒకరికి సదానందం ప్రస్తుత వేతనంతో ఒకరికి ఉద్యోగం, అంత్యక్రియలకు రూ.50వేలు ఇస్తున్నట్లు ఒప్పందం కుదిరిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. కంపెనీలో తరుచూ ప్రమాదాలు జరుగడం బాధాకరమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. భువనగిరి ఏరియా ఆసుపత్రికి వెళ్లి సదానందం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాద సంఘటనపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏసీపీ శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ ప్రీమియర్ కంపెనీలో ప్రమాద కారణాలను తెలుసుకునేందుకు పూర్తి విచారణ చేపడతామన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్ ఆరోపించారు. ఇప్పటికైనా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ నేత గొంగిడి మహేందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి తదితర నాయకులు సదానందం కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఉద్యోగాల పేరుతో మోసం చేసిన ముగ్గురి అరెస్టు



శాలిగౌరారంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ కొండల్ రెడ్డి ప్రక్కన ఎస్ఐ సైదులు

శాలిగౌరారం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : తెలుగు రాష్ట్రాల్లోని విద్యుత్ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన కేసులో ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ జిల్లా శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలోని షీలానగర్ చెందిన వావిళ్లపల్లి సాయిరామ జగదీశ్ అలియాస్(శ్రీనివాస్‌రెడ్డి) అతడి తమ్ముడు మహేష్, అక్కడే మరిపాలెం ప్రాంతానికి చెందిన సనపాల సురేష్‌లు ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకుంటున్నారు. జల్సాలకు అలవాటుపడి తొందరగా డబ్బులు సంపాదించాలనే ఆపేక్షతో పథకం వేసుకున్నారు. వావిళ్లపల్లి సాయిరామజగదీష్ నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన మందుల వెంకన్న, మందుల శివాజీలకు ఫోన్ చేసి తన పేరు శ్రీనివాస్‌రెడ్డి అని నల్లగొండలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో ఏఈగా ఉద్యోగం చేస్తున్నట్లు పరిచయం చేసుకున్నారు. డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ ఉన్నాయని, మీరు దరఖాస్తు చేసుకుంటే ఉద్యోగం వస్తుందని నమ్మించి ఒక్కొక్కరి నుంచి రూ.1,410 ప్రాసెస్ ఫీజు కింద వసూలు చేశారు. అనంతరం వీరు నల్లగొండలోని ట్రాన్స్‌కో కార్యాలయానికి వెళ్లి విచారించగా అక్కడ శ్రీనివాస్‌రెడ్డి అనే పేరుతో ఎటువంటి అధికారి లేరని తాము మోసపోయారని గ్రహించి ఈ నెల 8న శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఈ నెల 12న వావిళ్లపల్లి సాయిరామ జగదీష్ హైదరాబాద్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న ఎస్ఐ సైదులు నకిరేకల్ శివారులోని ఓ హోటల్ వద్ద అతడితో పాటు అతడి తమ్ముడు మహేశ్, సనపాల సురేష్ పట్టుకున్నారు. ఏడాదిన్నర నుంచి సోషల్ మీడియాలో, ఇతర మాధ్యమాల ద్వారా ఫోన్ నెంబర్లు సేకరించి నిరుద్యోగులను లక్ష్యంగా చేసి ఒక్కొక్కరి నుంచి రూ.1410 వసూలు చేస్తున్నట్లు విచారణలో తెలుసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు సిమ్‌కార్డులు వాడుతున్నట్లు ఎస్ఐ గుర్తించారు. వీరి నుంచి 11 మొబైల్ ఫోన్లు, 7 బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకాలు, రూ.1600 స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురి నిందుతులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కొండల్‌రెడ్డి తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

కోదాడ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి):కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో జరిగింది. ఎస్ఐ సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని గోల్డెన్‌సిటీలో నూకల మహేష్(35) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో సోమవారం రాత్రి ఉరివేసుకున్నాడు. ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. మహేష్ అన్న శంకర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక డంపు సీజ్

డిండి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : ఎలాంటి అనుమతులు లేకుండా నల్లగొండ జిల్లా డిండి మండలకేంద్రానికి టిప్పర్‌ల ద్వారా తరలించిన ఇసుకను మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ బాలకృష్ణ సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజ్ చేసిన ఇసుకను మైనింగ్ అధికారులకు స్వాధీనం చేస్తామన్నారు. అక్రమంగా ఇసుక తరలించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక తరలించినవారిని బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో క్రీడా సామాగ్రి చోరీ

బొమ్మలరామారం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోరీ జరిగినట్లు ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం సోమవారం పాఠశాల తెరిచేందుకు వెళ్లగా వంట గదితో పాటు క్రీడా సామాగ్రి భద్రపరిచే గది తలుపులు ధ్వంసం చేసి ఉన్నాయన్నారు. బీరువాలో దాచిన విలువైన స్పోర్ట్స్ సామాగ్రిని చోరీ చేశారని ఆమె తెలిపారు. మూడు రోజుల పాటు పాఠశాలకు సెలవులు రావడంతో పాఠశాల ఆవరణలో మద్యం తాగిందుకు అడ్డాగా మార్చారన్నారు. తాగేసిన సీసలను తరగతి గదుల్లో పగలగొట్టి వెళ్లారని తెలిపారు. పాఠశాలలో జరిగిన చోరీపై స్థానిక పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు.

నిత్యపెళ్లికొడుకు సస్పెన్షన్

మునగాల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా నడిగూడెం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ కృష్ణరాజును ఎస్పీ కొత్తపల్లి నర్సింహ సస్పెండ్ చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు. ఇదిలా ఉండగా నిత్య పెళ్లికొడుకు అవతారం శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. కృష్ణంరాజు ఇప్పటివరకు మూడు పెళ్లిళు చేసుకున్నారని, అందులో మైనర్ బాలికను వివాహం చేసుకొని వదిలేసిన విషయాలపై విచారణ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పోలీస్ యూనిఫాంతో ఉన్న వారు నిబంధనలు ఉల్లంగిస్తే శాఖ పరిమైన చర్యలు ఉంటాయన్నారు.

మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి



కళాశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జనవిజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ మువ్వా రామారావు

మిర్యాలగూడ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ తగినంత పౌష్టికాహారం తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం గిరిజన గురుకుల బాలికల కళాశాలలో జనవిజ్ఞాన వేదిక, సమూహ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో రక్తహీనత లేకుండా ఉండాలంటే రోజూ ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని, కోడిగుడ్డు, పప్పు లాంటి ఐరన్, ప్రొటీన్ కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ్ మాట్లాడుతూ స్త్రీలు రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ, సమానత్వం సమాన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. దీంతో స్త్రీలు సాధికారతను సాధించవచ్చన్నారు. సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో 51-హెచ్ ప్రకారం ప్రతీ పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ప్రిన్సిపాల్ సరితారెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అంతర్గత మురుగుకాల్వ

పనులను పూర్తిచేయాలి

మిర్యాలగూడ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : మిర్యాలగూడ మునిసిపాలిటీ పరిధిలో అంతర్గత మురుగుకాల్వల పనులను వెంటనే పూర్తిచేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.1200కోట్లతో 17 మునిసిపాలిటీల్లో అంతర్గత డ్రైనేజీ, వాటర్ సప్లయ్ పనులను ఏడాది క్రితం ప్రారంభించారన్నారు. కాగా పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. సమావేశంలో పార్టీ టూటౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, జిల్లా నాయకులు గుణగంటి రామచంద్రు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిల్లుట్ల సైదులు, చారీ, వాడపల్లి రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకు నీరందించాలి

మిర్యాలగూడ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : నాగార్జునసాగర్ సాగర్ ఎడమకాల్వ పరిధిలోని ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ లేన్లను ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని తెలంగాణ ఎత్తిపోతల పథకాల రైతుల సంఘం అధ్యక్షులు పాదూరి శశిధర్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎత్తిపోతలకు ప్రత్యేక విద్యుత్ లేన్లు ఏర్పాటుచేసి నిరంతరం కరెంటు సరఫరా చేసి చివరి భూములకు సాగు నీరందించేలా చూడాలన్నారు. సమావేశంలో కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, భాషా పాల్గొన్నారు.

ప్రాజెక్టులకు జలకళ

● నిండుకుండలా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టులు

రెండు, మూడు రోజులుగా కురుస్తున్నవర్షాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి. పలు మండలాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లి చెరువులు అలుగుపారుతున్నాయి.

- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



డిండి ప్రాజెక్టు రిజర్వాయర్

నాగార్జునసాగర్, ఆగస్టు 12, (ఆంధ్రజ్యోతి) : కృష్ణా పరీవాహక ప్రాంతంలో ఎగువన కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో కృష్ణా బేషిన్‌లో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. దీంతో సాగర్‌కు ఎగువన ఉన్న అన్నీ ప్రాజెక్టుల గేట్లు తెరుచుకున్నాయి. కృష్ణమ్మ బిరబిరా పరుగులిడుతూ సాగర్ వైపునకు వడివడిగా వస్తోంది. సాగర్ ప్రాజెక్టుకు వరద రాక పెరిగింది. నాగార్జునసాగర్‌కు ఎగువ నుంచి వరద రాక పెరిగింది. రెండు రోజులుగా 65వేల క్యూసెక్కుల నీరు రాగా, మంగళవారం 1,86,380 క్యూసెక్కుల నీరు వచ్చింది. దీంతో ప్రాజెక్టు 18 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 1,44,864 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువనుంచి వచ్చిన వరదను వచ్చినట్టే దిగువకు విడుదల చేస్తున్నారు. సోమవారం సాయంత్రం నాలుగు క్రస్ట్‌గేట్ల ద్వారా నీటిని విడుదల చేయగా, మంగళవారం ఉదయం 10గంటలకు ఎగువనుంచి వరద రాక పెరగడంతో మరో 4 గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి మొత్తం ఎనిమిది గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. 11గంటలకు మరో 4 గేట్లు ఎత్తి 12 గేట్ల ద్వారా, 12 గంటలకు మరో నాలుగు గేట్లను ఎత్తి 16 గేట్ల నుంచి, మధ్యాహ్నం 2 గంటలకు రెండు గేట్లను ఎత్తి మొత్తం 18 గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు(312.0450టీఎంసీలు) కాగా మంగళవారం సాయంత్రానికి 589.50 అడుగులుగా (310.5510 టీఎంసీలు) నమోదైంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 7,086 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 3,910 క్యూ సెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,420 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, 18 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 1,44,864 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌కు ఎగువనుంచి 1,86,380 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, అంతే మొత్తం దిగువకు విడుదల చేస్తున్నారు.

మూసీకి పోటెత్తిన ఇన్‌ఫ్లో...

కేతేపల్లి, వలిగొండ : హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ మూసీ పరీవాహక ప్రాంతాల్లో వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మూసీ ప్రాజెక్టుకు సోమవారం వరద పోటెత్తింది. దీంతో సూర్యాపేట, నల్లగొండ జిల్లాల నడుమ గల మూసీ ప్రాజెక్టుకు వారం రోజులుగా ఇన్‌ఫ్లో భారీగానే ఉంటోంది. ఈ క్రమంలో సోమవారం రాత్రి ఇన్‌ఫ్లో 16722.45 క్యూసెక్కులుగా నమోదైంది. దీంతో అప్పటివరకు 2 అడుగుల మేర ఎత్తి ఉంచిన ప్రాజెక్టు 2,3,10 నంబరు క్రస్ట్ గేట్లకు తోడు 4,8 నంబరు క్రస్ట్‌గేట్లను కలిపి మొత్తం ఐదుగేట్లు 5అడుగుల మేర ఎత్తి 16,125 క్యూసెక్కుల వరద నీటిని దిగువ మూసీకి వదిలారు. మంగళవారం సాయంత్రం వరకుకొనసాగిన వరద ఉధృతి ఆ తర్వాత కొంత నెమ్మదించడంతో 4 నంబరు క్రస్ట్‌గేటును మూసివేశారు. మంగళవారం రాత్రి పొద్దుపోయే వరకు నాలుగు క్రస్ట్ గేట్లతో 7388. 88 క్యూసెక్కుల వరదనీటి విడుదల కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉంటే 645అడుగులు (4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.22 అడుగులు (4టీఎంసీలు)గా ఉంది. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టుకు 231.22 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వలిగొండ మండలం భీమలింగం కత్వ వద్ద భారీగా నీరు చేరడంతో వలిగొండ మండలం సంగెం-బొల్లేపల్లి మధ్య నాలుగు రోజులుగా రాకపోకలు నిలిచి పోయాయి. దీంతో 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న వలిగొండకు వచ్చి ఆయా గ్రామాలకు వెళుతున్నారు. మూసీ పరివా హకంతో పాటు బోరు, బావులు, కాల్వల కింద వరి నాట్లు ఊపందుకున్నాయి.

పులిచింతలకు భారీగా వరద

చింతలపాలెం : సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలో పులిచింతల ప్రాజెక్టుకు భారీ వరద కొనసాగుతోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో 1,82,656 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తోంది. విద్యుత్ ఉత్పత్తి ద్వారా 17 వేల క్యూసెక్కులు రాగా 6 గేట్లు నాలుగు మీటర్లు, ఒక గేటు 2.5 మీటర్లు ఎత్తి 2,20,121 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 173.062 నిల్వ ఉన్నది. ప్రాజెక్టులోకి వచ్చిన వరద వచ్చినట్టుగా దిగువకు వదులుతున్నారు.

నిండుకుండలా డిండి జలాశయం

డిండి : ఎగువన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు డిండి రిజర్వాయర్‌కు నీరు వచ్చి చేరుతుండడంతో జలాశయం జలకళ సంతరించుకుంది. దీంతో రైతులతో ఆనందం వెల్లువిరుస్తోంది. ప్రాజెక్టు నుంచి గతనెల 30న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ నీటిని విడుదల చేయడంతో రైతులు వానాకాలం సాగుకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే వ్యవసాయ బోర్లు, బావులు ఉన్న రైతులు వానాకాలం నార్లు పోయగా నీటి వనరులు ఉన్న మరికొందరు రైతులు అక్కడక్కడ నాట్లు వేశారు. డిండి ప్రాజెక్టు నీటి విడుదల సమయంలో 17.10 అడుగులు మాత్రమే నీరు ల్వ ఉంది. ఆగస్టు మొదటివారం నుంచి దుందుభి వాగు పరవళ్లు తొక్కుతూ డిండి ప్రాజెక్టుకు వరద ప్రవాహం వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 36 అడుగులు కాగా మంగళవారం సాయంత్రానికి 29 అడుగులకు చేరింది. వర్షపు నీటికితోడు కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాలువ నీరు వచ్చి చేరుతుండడంతో మూడు, నాలుగు రోజుల్లో డిండి ప్రాజెక్టు ఓవర్‌ఫ్లో అయ్యే అవకాశాలు ఉన్నాయి.

వర్షాధార, మధ్యతరహా ప్రాజెక్టు అయిన డిండి రిజర్వాయర్ గతంలో నాలుగేదళ్లకు ఒక్కసారి భారీ తుపాన్లు వచ్చినప్పుడు మాత్రమే నీరు వచ్చి చేరేది. గత 7 ఏళ్లుగా వర్షపునీటికి కల్వకుర్తి ఎత్తిపోతల నీరు కూడ తోడవ్వడంతో ఆయకట్టు పరిధిలోని 12, 500 ఎకరాలు సాగులోకి వచ్చింది. గతేడాది వానాకాలం యాసంగి రెండు సీజన్‌లకు నీరు అందడంతో రైతులు వరిసాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.



బంకాపురం వాగుకు అడ్డుగా ఏర్పాటు చేసిన బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు

పొంగుతున్న నిడమనూరు చిలుకల వాగు

నిడమనూరు : నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాల్లోని చెరువులు నిండి అలుగులు పోస్తున్నాయి. లెవెల్ కెనాల్(ఎల్ఎల్‌సీ)కు కూడా నీటిని విడుదల చేయడంతో చెరువులు జలకళను సం తరించుకుంటున్నాయి. మండల కేంద్రంలోని నల్లచౌట చెరు వు పూర్తి స్థాయిలో నీటితో నిండి అలుగు పోస్తుంది. అదేవిధంగా నిడమనూరు చిలుకల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బంకాపురం కల్వర్టు మీదుగా వరదనీరు ముంచెత్తింది. దీంతో మండలంలోని నిడమనూరు మీదుగా బంకాపురం, వెనిగండ్ల తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున పోలీసులు ముందు జాగ్రత్తగా వాగుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేయించారు. దీంతో బంకాపురం, వెనిగండ్ల గ్రా మాలకు 14వ మైలురాయి చెక్‌పోస్టు మీదుగా ప్రయాణాలను మళ్లించారు.

మూసీని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు..



భీమారం లోలెవల్ కాజ్‌వే వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

కేతేపల్లి , సూర్యాపేట రూరల్ : హైదరాబాద్ నగరంతో పాటు ఎగువన భారీగా కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతున్న మూసీ ప్రాజెక్టును నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి జిల్లా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు విస్తీర్ణం, నీటి నిల్వ సామర్థ్యం, డ్యామ్‌కు గల వివిధ రకాల గేట్లు, సాగునీటి విడుదలకు గల కాల్వలు వాటి సామర్థ్యాలను నీటిపారుదల శాఖ, మూసీ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీలు కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామ శివారులో మూసీ నదిపై గల లోలెవల్ కాజ్‌వేను పరిశీలించారు. సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి భీమారం మీదుగా మిర్యాలగూడ పట్టణానికి ఈ కాజ్‌వే మీదుగా వెళ్లే వాహనాలు ప్రమాదం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మూసీ అధికారులతో సమన్వయం చేసుకుని డ్యామ్ నుంచి నీటి విడుదల పరిమాణం పెరిగిన సమయాల్లో భీమారం కాజ్‌వే వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి వాహనాలను వయా కొప్పోలు, భీమారం మీదుగా మిర్యాలగూడ మళ్లించాలని సూచించారు. కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ ఈఈ వెంకటరమణ, మూసీ డీఈ చంద్రశేఖర్, జేఈ కీర్తి, వాణి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఎస్ఐ యు.సతీష్, ఆర్ఐ వెంకన్న, ఏఆర్ఐ రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :ఎస్పీ

భారీ వర్షాల నేపథ్యంలో మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ సూచించారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం భీమారం గ్రామ శివారులో మూసీ నదిపై గల లోలెవల్ కాజ్‌వే వద్ద వరద నీటి ఉధృతిని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట-మిర్యాలగూడ పట్టణాల మధ్య రాకపోకల సాగించే వాహనదారులు లోలెవల్ కాజ్‌వేపై ప్రయాణించే సందర్భంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. వరద ఉధృతి అధికంగా ఉన్నప్పుడు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని సూచించారు.



మూసీ ఉధృతిని పరిశీలిస్తున్న సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

ఆమనగల్లు చెరువుకు మూసీ వరద

వేములపల్లి : నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలో పెద్ద చెరువైన ఆమనగల్లు ఊర చెరువుకు మూసీ నుంచి మంగళవారం భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో చెరువు నిండుకుండలా మారి చెరువు అలుగుపోస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని పంటపొలాలు నీటమునిగి లక్ష్మీదేవిగూడెం శివారులోని భీమారం-సూర్యాపేట రహదారిపైగల లోలెవల్ వంతెన పైకి అలుగునీరు వచ్చి చేరడంతో రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుండడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.



అలుగుపోస్తున్న వేములపల్లి మండలం ఆమనగల్లు చెరువు

పర్యావరణ పరిరక్షకులుగా విద్యార్థులు తీర్చిదిద్దాలి

నల్లగొండ, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలోని డిగ్రీ, పీజీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, ఫార్మాకల్చర్, ఘన వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పునరుద్ధరణపై అవగాహన కల్పించాలని ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించి పశ్చిమబెంగాల్, డార్జిలింగ్‌లోని టీడీ స్వచ్ఛంద సంస్థతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతులైన యువత పర్యావరణ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఉత్సవ్ ప్రధాన్ తేడీతో పాటు అకాడమీ సెల్ డైరెక్టర్ సురేష్ రెడ్డి, మిర్యాల రమేష్, ప్రేమ్ సాగర్, తిరుమల రామచందర్‌గౌడ్, శివరాం, సమిన్, ఖాజీం, మురళి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల ఎస్ఈగా శ్రీనివాస్‌రెడ్డి



శ్రీనివాస్‌రెడ్డి

దేవరకొండ, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు ఎస్ఈగా శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. డిండి ఇన్‌చార్జి ఎస్ఈగా బద్రునాయక్ నుంచి బాధ్యతలను చేపట్టారు. నల్లగొండ జిల్లాలో ఉదయ సముద్రం ఈఈగా, వరంగల్ జిల్లాలో పాల్వీకంట్రోల్ ఎస్ఈగా పనిచేశారు. ప్రమోషన్‌పై ఎస్ఈగా డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనకు కార్యాలయ అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నాగార్జునసాగర్,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో తెలుగు బోధించడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మాధవిలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులతో పాసై ఉండాలని సూచించారు. నెట్, స్లెట్, పీహెచ్‌డీ. అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 13వ తేదీన తన ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆమె సూచించారు పూర్తి వివరాలకు 9492540363 నంబర్‌ను సంప్రదించాలని వివరించారు.

వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు మంజూరు

● రైతులకు రాయితీపై యంత్రాలు, పరికరాలు ● ఉమ్మడి జిల్లాకు రూ.14.65 కోట్ల నిధులు

(ఆంధ్రజ్యోతి -మోత్కూరు): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇటీవల భారీవర్షాలు కురవడంతో సాగు పనులు ఊపందుకున్నాయి. అయితే కూలీల కొరత విపరీతంగా ఉంది. ట్రాక్టర్లతో దున్నడమే కాకుండా పలు రకాల పనులు యంత్రాలతో చేసే అవకాశమున్నా యంత్రాల ధరలు ఎక్కువగా ఉండడంతో రైతులు వాటి కొనుగోలు చేయలేక కూలీలపైనే ఆధారపడుతున్నారు. కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు ఇచ్చేది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో ట్రాక్టర్లు ఇచ్చి ఆ తర్వాత నిలిపివేసింది. తాజాగా సబ్సిడీపైయంత్ర పరికరాలు ఇవ్వడానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.

ఎనిమిదేళ్ల తర్వాత...

వ్యవసాయ రంగం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఇందులో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాగులో ఆధునిక యంత్రాల వాడకాన్ని ప్రోత్సహించేందుకు వ్యవసాయ యాంత్రీకరణ (ఫామ్ మెకనైజేషన్) పథకం ప్రవేశపెట్టింది. అధికారంలోకి వచ్చిన కొత్తలో ట్రాక్టర్లు ఇచ్చి ఆ పథకాన్ని అటకెక్కించేసింది. యంత్రలక్ష్మి పేరుతో ప్రవేశపెట్టిన పథకం మున్నాళ్ల ముచ్చటే అయ్యింది. సుమారు ఎనిమిదేళ్లుగా రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు అందక, పూర్తి డబ్బు పెట్టి కొనలేక ఇబ్బందులు పడ్డారు. సబ్సిడీ యంత్ర పరికరాలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాల్సి ఉంటుంది.

ఉమ్మడి జిల్లాకు రూ.14.65 కోట్లు మంజూరు

రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు సబ్సిడీ పై అందించడానికి ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రూ.14.65 కోట్లు మంజూరు చేసింది. ఇందులో నల్లగొండ జిల్లాకు రూ.8.91 కోట్లు, సూర్యాపేట జిల్లాకు రూ.4,47,16,000, యాదాద్రి భువనగిరి జిల్లాకు రూ.1,27,44,000 కేటాయించారు.

40 నుంచి 50 శాతం రాయితీ

వ్యవసాయ యాంత్రీకరణను ప్రొత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్న, చిన్నకారు రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు అందించనున్నాయి. ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీ ఇస్తారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రొటోవేటర్లు, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, డిస్కహారో, కల్టివేటర్, ఎంబీపుష్, కేజీవీల్స్, ఫ్లో, పవర్ వీడర్స్, బండ్ ఫార్మర్స్ పవర్ టిల్లర్, గడ్డి కట్టలు కట్టే యంత్రాలు సబ్సిడీపై ఇవ్వనున్నారు.

దరఖాస్తుకు రేపే ఆఖరు తేదీ

వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీపై పొందడానికి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 14 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

ఎంపిక విధానం

రాయితీ పరికరాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న రైతుల నుంచి లబ్ధిదారుల ఎంపిక కోసం రెండు కమిటీలు ఏర్పాటు చేస్తారని తెలుస్తుంది. ఒక కమిటీలో మండల వ్యవసాయ అధికారి కన్వీనర్‌గా, తహసీల్దార్, ఎంపీడీవోలు సభ్యులుగా ఉంటారని, ఈ కమిటి రూ.లక్ష లోపు విలువ కల్గిన యంత్రాలను పొందాలనుకున్న లబ్ధిదారులను ఎంపిక చేస్తుందంటున్నారు. మరో కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్‌గా, ఆగ్రోస్ రీజినల్ మేనేజర్, వ్యవసాయ శాస్త్రవేత్త, లీడ్ బ్యాంకు మేనేజరు సభ్యులుగా ఉంటారంటున్నారు. రూ.లక్షపైన ధర ఉన్న యంత్రాలు పొందే లబ్ధిదారులను ఈ కమిటీ ఎంపిక చేయనున్నది

జిల్లాల వారీగా కేటాయింపు ఇలా..

యాదాద్రి భువనగిరి జిల్లాకు 1289 బ్యాటరీ స్ప్రేయర్లుకు రూ.12.89 లక్షలు, 204 పవర్ స్ప్రేయర్లకు రూ.20.40లక్షలు, 63 రొటటోవేటర్లకు 31.50లక్షలు, 17 సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్‌కు రూ.5.10లక్షలు, 61 డిస్కహారో, కల్టివేటర్, ఎంబీఫ్లౌ, కేజీవీల్స్‌కు రూ.12.20లక్షలు, 8 బండ్ ఫార్మర్స్ (నాన్ పీటీవో, పీటీవో)కు రూ.6.60లక్షలు, 8 పవర్ వీడర్స్‌కు రూ.2.80లక్షలు, 17 బుష్ కట్టర్స్‌కు రూ.5.95లక్షలు, 12 పవర్ టిల్లర్స్‌కు రూ.12 లక్షలు, 18 గడ్డి కట్టలు కట్టే యంత్రాలకు రూ.18లక్షలు కేటాయించారు. సూర్యాపేట జిల్లాకు 4,366 బ్యాటరీ స్ప్రేయర్లుకు రూ.43.66 లక్షలు, 647 పవర్ స్ప్రేయర్లకు రూ.64.70 లక్షలు, 195 రొటోవేటర్లకు రూ.97.50 లక్షలు, 46 సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్‌కు రూ.13.80 లక్షలు, 290 డిస్కహారో, కల్టివేటర్, ఎంబీఫ్లౌ, కేజీవీల్స్‌కు రూ.58 లక్షలు, 35 బండ్ ఫార్మర్స్ (నాన్ పీటీవో, పీటీవో)కు రూ.32.25 లక్షలు, 25 పవర్ వీడర్స్‌కు రూ.8.75 లక్షలు, 50 బుష్ కట్టర్స్‌కు రూ.17.50 లక్షలు, 33 పవర్ టిల్లర్స్‌కు రూ.33 లక్షలు, 58 గడ్డి కట్టలు కట్టే యంత్రాలకు రూ.58 లక్షలు, 20 మొక్కజొన్న గింజలు వలిచే యంత్రాలక రూ.20 లక్షలు కేటాయించారు.

రైతులు వినియోగించుకోవాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు అందిస్తుంది. గురువారం వరకు దరఖాస్తులు స్వీకరిస్తాం. ఆసక్తి, అవసరం ఉన్న రైతులు తమకు కావాల్సిన యంత్ర పరికరాల కోసం సంబంధిత ఏఈవో, లేదా ఏవోలకు దరఖాస్తు చేసుకోవాలి. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- పి.వి.రమణారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి, యాదాద్రి భువనగిరి

ప్రభుత్వ ఆస్పత్రిలో పేదోడికి న్యాయం జరగాలి

● ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే ● ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



ఎలగలగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ సత్యం

మునుగోడు/మునుగోడు రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రికిలో పేదోడికి న్యాయం జరగాలి, ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేట్ పాఠశాలలు పేదవాడి రక్తం తాగుతున్నాయని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండల పరిధిలోని ఎలగలగూడెం గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆనాడు సరేనా నిధులు లేక నియోజకవర్గంలో రోడ్లు అభివృద్ధికి నోచుకోలేదని, ప్రస్తుతం మునుగోడు నియోజకవర్గంలో అన్ని రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో కృషి చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, పంచాయతీరాజ్ డీఈ నాగేశ్వరరావు, ఏఈ సతీష్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సీపీఐ జిల్లా నాయకులు గురిజ రామచంద్రం, తీర్పాటి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనంత లింగస్వామి గౌడ్, ఈదులకంటి కైలాస్, మాజీ సర్పంచులు సురిగి చలపతి, తాటికొండ సైదులు, మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, జక్కుల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్ రెడ్డి, పోలగొని ప్రకాష్ గౌడ్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

'మన ఊరు. మన మండలం. మన నియోజకవర్గం.. మనమందరం..' అనే నినాదంతో స్థానిక నేతలందరూ సామాజిక దృక్పథంతో అభివృద్ధి కోసం భాగస్వాములు కావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిలో స్థానిక ముఖ్యనేతలతో సమీక్ష సమావేశం జరిగింది. అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై ప్రత్యేకంగా చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనవంతు బాధ్యతగా నామాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో నిధులు కెటా యిస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నానని తెలిపారు. నియోజకవర్గంలో తొలి ప్రాధాన్యంగా విద్యాలయాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టామన్నారు. నాయకులే కాదు ఎన్నారైలు సైతం అభివృద్ధిలో భాగస్వామ్యం అయితేనే మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడి పాల్గొన్నారు.

నిషేధిత కలుపు మందు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలి

మోత్కూరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిషేధించిన గ్లైఫోసెట్ కలుపు నివారణ మందును ఎరువుల దుకాణాల్లో విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని సేంద్రియ రైతు బిళ్లపాటి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు మంగళవారం ఎంఏవో వి.కీర్తికి వినతి పత్రం అందజేశారు. మోత్కూరు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఈ కలుపు నివారణ మందును వి చ్చలవిడిగా విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. హైడోస్ కలిగిన గ్లైఫోసెట్ మందు పిచికారీ చేయడం వల్ల మనుషులకు, పశువులకు పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు వారాల నరేష్, చాతరాశి వెంకన్న, నోముల రమేష్ ఆయన వెంట ఉన్నారు.

క్షేత్ర పాలకుడికి నాగవల్లీ దళార్చనలు



యాదాద్రిలో హారతి నివేదిస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజ నేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహు డికి నిత్య కల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండ పైన విష్ణు పుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో అర్చకులు వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసినా అర్చకులు తమలపాకులు, సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాత సేవలతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను పాంచరాత్రగమశాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంలో శ్రీ పర్వతవర్థిని రామలింగేశ్వర స్వామికి ముఖ మండపంలోని స్ఫటిక మూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ చేపట్టారు. ఆలయ ఖజానాకు రూ.15,48,666 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.

వైభవంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణం

మఠంపల్లి: ప్రసిద్ధి గాంచిన మట్టపల్లి దేవాలయంలో శ్రీరాజ లక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య శాశ్వత కల్యాణాన్ని మంగళవారం అర్చకులు వేదమంత్రోచ్ఛరణాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విష్వక్సేన పూజ, పుణ్యాహవాచానం, అమ్మవార్లకు పంచామృతాభిషేకం, అష్టోత్తర సహస్ర కుంకుమార్చనలు, అనంతరం కల్యాణ తంతులో భాగంగా ఎదుర్కోళ్ల మహోత్సవంతో కల్యాణాన్ని కమనీయంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో నవీన్, ఆలయ అర్చకులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



అంబులెన్స్‌లో జన్మించిన ఆడ శిశువు

108లో మహిళ ప్రసవం

పెద్దవూర, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి):పురిటినొప్పులు ఎక్కువై 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవించింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలోని పర్వేదుల గ్రామంలో మంగళవారం జరిగింది. అంబులెన్స్ ఈఎంటీ కె.రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పర్వేదుల గ్రామానికి చెందిన ఎలిమినేటి శిరీష పురిటినొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. వెంటనే ఈఎంటీ రాకేష్, పైలట్ గణేష్ నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికం కావడంతో ఈఎంటీ రాకేష్ డాక్టర్ శ్రీకాంత్ సూచనల మేరకు వైద్యం అందించి గర్భిణికి సుఖప్రసవం అయ్యే లా చూశాడు. మహిళ ఆడబిడ్డకు జన్మనివ్వ గా తల్లి బిడ్డా క్షేమంగా ఉండడంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చెర్వుగట్టు అవినీతిపై విచారణ జరిపించాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని దేవస్థానం మాజీ చైర్మన్ నల్ల వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దేవస్థానంలో ఏయే విభాగాల్లో ఏ రకంగా అవినీతి జరుగుతుందో పేర్కొంటూ 37అంశాల ఫిర్యాదు కాపీని అందజేశారు. టెండర్ మొదలు అన్నివిభాగాల్లో పారదర్శకత లోపించిందని పేర్కొన్నారు.

తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

కట్టంగూరు, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): కట్టంగూరులోని కేజీబీవీ పాఠశాలలో కనీస వసతులు లేవని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించడం వాస్తవం కాదని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. కట్టంగూరులోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం మాట్లాడారు. విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నా వసతులు లేవని తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు గద్దపాటి దానయ్య, బూరుగు శ్రీను, బిక్షం, బండారు కృష్ణ పాల్గొన్నారు.

కంప్యూటర్ మిథ్య

● పీఎంశ్రీ కింద బీ.వెల్లెంల హైస్కూల్‌కు 12 కంప్యూటర్లు ● ఫ్యాకల్టీ కోసం విద్యార్థుల ఎదురుచూపు



బీ.వెల్లెంల జడ్పీ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు

నార్కట్‌పల్లి, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయి నుంచే సాంకేతిక విద్యపై నైపుణ్యం పెంపొందించే ఉద్దేశంతో పాఠశాలకు అందజేసిన కంప్యూటర్లు వృథాగా ఉన్నాయి. పాఠశాలకు కంప్యూటర్లు చేరి నెలలు గడుస్తున్నా వాటిని ఇన్‌స్టాల్ చేయలేదు. ఫలితంగా సాంకేతిక విద్యపై శిక్షణ కోసం ఆసక్తిగా ఉన్న విద్యార్థులకు ఎదురుచూపు తప్పడం లేదు. మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)లో భాగంగా గతేడాది నుంచి కొత్తగా తీసుకువచ్చిన పీఎంశ్రీ పథకం కింద ఎంపికైంది. ఈ పథకం కింద జిల్లాలో రెండు దఫాలుగా మొత్తం 43పాఠశాలలు ఎంపిక కాగా బీ.వెల్లెంల జడ్పీ ఉన్నత పాఠశాల రెండో దఫా గుర్తించారు. ఓ ఏజెన్సీ ద్వారా బీ.వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కూడా 12కంప్యూటర్లతో పాటు ఓ ప్రింటర్ కూడా గత విద్యా సంవత్సరం చేరాయి. ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించి ఈ కంప్యూటర్ల ద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్య, వాటి పనితీరుపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. కంప్యూటర్ విద్యను బోధించే ఫాకల్టీలను మాత్రం నేటికీ కేటాయించలేదు. ఇంటర్నెట్ సౌకర్యం కూడా కల్పించలేదు. దీంతో వీటిని పాఠశాలలోని క్రీడా గదిలో భద్రపర్చారు. కంప్యూటర్ల విలువ రూ.5 లక్షలకు పైగా ఉండొచ్చని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

కంప్యూటర్ కోర్సుపై ఆసక్తి ఉంది



కంప్యూటర్ కోర్సు నేర్చుకోవాలని ఎంతో ఆసక్తిగా ఉంది. మా గ్రామంలో కంప్యూటర్ కోర్సులు నేర్పే వనరులు లేవు, నల్లగొండకు వెళ్లే అవకాశం లేదు. అదే సమయంలో పాఠశాల్లోనే కంప్యూటర్ కోర్సులు నేర్చుకునే అవకాశం కల్పించారని తెలిసి సంతోషించాం. కానీ నేటికీ ఫాకల్టీని ఇవ్వకపోవడంతో కంప్యూటర్‌పై అవగాహన, కోర్సు నేర్చుకునే అవకాశం కలగానే మిగులుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఫాకల్టీని ఏర్పాటు చేయాలి.

● పెండెం ఉదయశ్రీ, విద్యార్థిని

ఫ్యాకల్టీ కావాలని చెప్పాం



కంప్యూటర్ విద్యాబోధన, సాంకేతిక విద్యపై శిక్షణ ఇవ్వడం కోసం ఫ్యాకల్టీని ఇవ్వాలని పీఎంశ్రీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. రాష్ట్ర వ్యాప్తంగా పీఎంశ్రీ కింద ఎంపికైన పాఠశాలల హెచ్‌ఎంలతో కూడిన వాట్సాప్ గ్రూప్‌లో పీఎంశ్రీ అమలు అధికారులు అడిగిన మేరకు మా పాఠశాలకు కంప్యూటర్ ఫాకల్టీని పంపాలని కోరాం. త్వరలో పంపిస్తామని సమాధానం ఇచ్చారు. కొద్ది రోజులు వేచి చూసి మరోసారి వారి దృష్టికి తీసుకెళ్లి కంప్యూటర్ విద్యను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తాం.

● కూకుట్ల నర్సింహ, హెచ్‌ఎం, బీ.వెల్లెంల జడ్పీహెచ్‌ఎస్.

ఏచూరి ఆశయాలు సాధించాలి



సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ రూరల్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): సీపీఎం నాయకుడు దివంగత సీతారాం ఏచూరి ఆశయాలు సాధించాలని ఆ పార్టీ నాయకులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి అన్నారు. ఏచూరి 73వ జయంతి సందర్భంగా మంగళవారం డాక్టర్స్ కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, అంతర్జాతీయ కమ్యూనిస్టులను ఏకం చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్లమెంట్‌లో గళమెత్తారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ అలీ, లక్ష్మమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి



ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందజేస్తున్న సత్యనారాయణ

చిట్యాల, ఆగస్టు 12,(ఆంధ్రజ్యోతి): చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలని ఎస్ఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల ప్రత్యేకాధికారి శ్రవణ్‌కుమార్, ఎంఈవో పోనుగోతు సైదానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలకు మంజూరైన రూ.7లక్షలను హెచ్‌ఎం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగంపై ప్రశ్నించిన ఉపాధ్యాయులపై హెచ్‌ఎం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌పీ జిల్లా నాయకుడు గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



పాఠశాలలో వంటలు పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి హరీష్

కేతేపల్లి, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ జె.హరీష్‌కుమార్ అన్నారు. మండలంలోని బొప్పారం గ్రామ శివారులో గల బీసీ బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వంటల నాణ్యతను పరిశీలించారు. పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల వసతి గదులు, భోజన హాల్, తాగునీటి వసతి తదితర అంశాలపై విద్యార్థులు, పాఠశాల బోధనా సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. ఆ తర్వాత మండల కేంద్రం కేతేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది, మందుల నిల్వలు, ఇన్‌పేషెంట్, అవుట్ పేషెంట్ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో నాగలక్ష్మి, వైద్యాధికారి అర్చన తదితరులు ఉన్నారు.

విద్యా పరిరక్షణకు ఉద్యమించాలి



జెండా ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నల్లగొండ రూరల్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్య పరిరక్షణ, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య పిలుపు నిచ్చారు. సంఘం 90వ ఆవిర్భావం సందర్భంగా మంగళవారం నల్లగొండలో సంఘం జెండా ఆవిష్కరించారు. భారతదేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా, స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతో మంది యువ కిషోరాలు ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరిగల వెంకటేష్, గుర్రం వెంకటరెడ్డి, సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యం



కేజీబీవీ పాఠశాలలో వంటలు పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కట్టంగూరులోని కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాలను మంగళవారం పరిశీలించారు. వంటగది, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కనీస వసతులు లేవని, నూక బియ్యంతో అన్నం పెడుతున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బయటకు ప్రగల్భాలు పలుకుతున్నారు తప్ప ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. పాఠశాలలో గదులకు కిటికీలు లేవని, తాగునీటి సమస్య ఉందని, బోర్ నీటిని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాం, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నాయకులు పెద్ది బాలనర్సింహ, దాసరి సంజయ్, రెడ్డిపల్లి మనోహర్, మంగదుడ్ల వెంకన్న, పోతరాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం



మర్రిగూడలో పోలీసులు అదుపులోకి తీసుకున్న బీజేపీ నాయకులు

మర్రిగూడ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నాయకుల అరెస్టు అప్రజాస్వామికమని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి అన్నారు. మర్రిగూడలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌లో పెద్దమ్మ గుడి దగ్గర చేపడుతున్న కుంకుమార్చన కార్యక్రమానికి బీజేపీ నాయకులు వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు రాజేంద్రనాయక్, పందుల రాములుగౌడ్, గోపాల్ గ్యార, చంద్రకళ, యాదయ్య ఉన్నారు.

కనగల్: హైదరాబాద్ పెద్దమ్మ గుడిలో జరిగే పూజలకు వెళ్తున్న బీజేపీ నేతలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, నాయకులు పంతంగి సైదులుగౌడ్, ఏటెల్లి సైదులు, కట్ట హరిబాబు, పోలోజు బిక్ష మాచారి, ముత్యం, కానుగు గోపి, సైదులు తదిరులున్నారు.

చిట్యాల: పట్టణంలోని బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. చలో పెద్దమ్మ తల్లి దేవాలయం కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, చికిలంమెట్ల అశోక్, పాల రవివర్మ, బెల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

మునుగోడు: మునుగోడులో బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్యయాదవ్, నాయకులు నరేందర్, పోలె వెంకన్న, వీరేశాన్ని అదుపులోకి తీసుకొని మధ్యాహ్నం తర్వాత వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

గొర్రెల స్కామా! అదెక్కడ?

(5వ పేజీ తరువాయి)

రాష్ట్ర స్థాయిలో గొర్రెల స్కామ్‌పై విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ చెల్లింపులు చర్చకు దారితీసింది. గత ప్రభుత్వం హయాంలో గొర్రెల పథకం నిలిచిన తరువాత మొదటి దశలో ఎన్ని యూనిట్లు పంపిణీ చేశారు? రీసైక్లింగ్ ఎన్ని జరిగాయి? ఏపీ రాష్ట్రం నుంచి కొనుగోలు చేసిన తరువాత తిరిగి ఎన్ని విక్రయించారనే దానిపై అధికారులు విచారణ నిర్వహించడంతోపాటు పోలీస్ కేసులు కూడా నమోదయ్యాయి. రీసైకింగ్ విషయంలో 90 కేసులకు పైగా ఉన్నాయి. అప్పట్లో పలువురు దళారులతో పాటు పశుసంవర్ధకశాఖ ఉద్యోగులపై కూడా ఆరోపణలు వచ్చాయి. కాగితాలపై గొర్రెల లెక్కలు చూపి క్షేత్ర స్థాయిలో లక్షల రూపాయలు చేతులు మారాయి. కొంతమంది ఇతర శాఖకు సంబంధించిన ఉద్యోగులు డిప్యుటేషన్ వేయించుకొని ఈ దోపిడీకి పాల్పడినట్లు అప్పట్లో గుసగుసలు వినిపించాయి.

నల్లగొండకు చెందిన అధికారి అరెస్టుతో..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గొర్రెల కొనుగోలు, బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలను కాగ్ నివేదిక సైతం కుండబద్దలు కొట్టింది. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక రైతు నుంచి 10 నుంచి 12 యూనిట్లు మాత్రమే కొనుగోలు చేయాలి. ఉమ్మడి జిల్లాలో మాత్రం అందుకు విరుద్ధంగా దళారుల నుంచి 150 నుంచి 200యూనిట్లు కొనుగోలు చేశారు. అందుకు సంబంధించిన బిల్లులు రూ.18కోట్ల వరకు నిలిపివేసినా, రెండు నెలల క్రితం రూ.6కోట్లు చెల్లించడం వివాదాస్పదమవుతోంది. పశుసంవర్ధకశాఖ మాత్రం వారికి చట్టబద్ధంగా మాత్రమే చెల్లించామని చెబుతోంది. 2024లో నలుగురు అధికారులను ఏసీబీ అధికారులు అరెస్టు చేయగా, వారిలో నల్లగొండ జిల్లాకు చెందిన వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ కూడా ఉన్నారు. ఆయన్ను అదుపులోకి తీసుకున్న అనంతరం పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులు సైతం ఇతర రాష్ట్రాలకు వెళ్లి గొర్రెల అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. తిరిగి వారిని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

1,172 నకిలీ ఇన్‌వాయిస్‌లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,172 నకిలీఇన్‌వాయిస్‌లకు చెల్లింపులు చేసినట్లు కాగ్ నివేదిక వెల్లడించింది. నల్లగొండకు చెందిన వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్‌ను అరెస్టు చేసిన అనంతరం అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో పశుసంవర్ధక శాఖకు చెందిన వారితో పాటు ఉత్సాహవంతులైన వారిని ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకువచ్చి కొనుగోళ్లు చేయించారు. నల్లగొండ జిల్లాలో మూడు శాఖలకు సంబంధించిన అధికారులు పశుసంవర్ధకశాఖకు డిప్యూటేషన్‌పై వెళ్లి దళారుల నుంచి పెద్ద మొత్తంలో గొర్రెల యూనిట్లను కొనుగోలు చేశారు. అయితే వీరిపై విచారణలో కొంత జాప్యం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంతోపాటు ఆటో నెంబర్‌లను ఉపయోగించి డీసీఎంలలో, లారీల్లో గొర్రెలను తరలించినట్లు ఫైల్ రూపొందించిన విషయం వెలుగుచూసింది. ఆటోలు, ద్విచక్ర వాహనాలపై వందల గొర్రెలను ఎలా తరలించారనే దానిపై కూపీ లాగడంతో అసలు స్కామ్ బయటపడింది.

రెండు నెలల క్రితం బిల్లులు చెల్లించాం

గొర్రెల కొనుగోళ్లకు సంబంధించి రెండు నెలల క్రితం రూ.6కోట్లకు పైగా బిల్లులు చెల్లించాం. జిల్లాలో గొర్రెల కొనుగోళ్ల విషయంలో ఎలాంటి అక్రమాలు, అవినీతి చోటు చేసుకోలేదని నిర్ధారించుకున్న తరువాతే 90శాతం బిల్లులు చెల్లించాం. కొంత మంది కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చుకోవడంతో బిల్లులు చెల్లించాం. జిల్లాలో గొర్రెల కొనుగోళ్ల స్కామ్ అనేది లేదు.

● డాక్టర్ రమేష్, జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ.

బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడతాం



నల్లగొండ రూరల్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా బీజేపీ అడ్డుకుంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి అన్నారు. బీసీ బిల్లుకు బీజేపీ అడ్డు తగులుతోందని ఆరోపిస్తూ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలో నిరసన తెలిపారు. ఇప్పటికైనా పార్లమెంట్‌లో బీసీ బిల్లు అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ర సైదిరెడ్డి, లెనిన్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదు

మర్రిగూడ, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు చల్లమల్ల కృష్ణారెడ్డికి లేదని డీసీసీ ఉపాధ్యక్షుడు మేకల జగన్‌రెడ్డి అన్నారు. మర్రిగూడలో మంగళవారం మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కృష్ణారెడ్డి తగదన్నారు. నియోజకవర్గం 20నెలల నుంచి అభివృద్ధికి నోచుకోలేదని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలోనే ఉంటున్నారన్నారు.

మృతుడి కుటుంబానికి భూపాల్‌రెడ్డి ఆర్థిక సాయం

కనగల్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగాలగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు మర్రి నర్సింహ్మ(45) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. నర్సింహ మృతదేహాన్ని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.30 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐతగోని యాదయ్యగౌడ్, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, బిక్షం తదితరులున్నారు. మర్రి నర్సింహ మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన రూ.10వేల ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి నర్సింహ కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



మాట్లాడుతున్న మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల

కేతేపల్లి, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నకిరేకల్ మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల అన్నారు. మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డేలో మాట్లాడారు. ప్రతి విద్యార్థీ లక్ష్యాన్ని ఎంచుకుని చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవడం సులభమవుతుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వీరేశం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎ. రాజేంద్రప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ మమత తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



నూతన కమిటీని సన్మానిస్తున్న నాయకులు

చిట్యాలరూరల్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని నాయీబ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు అంశల అనీల్‌కుమార్, జిల్లా నాయకుడు అంశల సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని వెలిమినేడులో గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో నాయీబ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నాయీబ్రాహ్మణులంతా ఐక్యతతో హక్కుల సాధించుకుంటామన్నారు. అనతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షకార్యదర్శులుగా కానుగుల నవీన్‌కుమార్, చికిలంమెట్ల రాజశేఖర్, కోశాధికారిగా అంశల మధుకిరణ్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో అంశల హరినాథ్, కానుగుల విష్ణు, అంశల శ్రవణ్‌కుమార్, చిట్యాల పాండు తదితరులు పాల్గొన్నారు.

యాదవ రేజిమెంట్‌ను పునరుద్ధరించాలి



యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

కనగల్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): యాదవ రేజిమెంట్‌ను పునరుద్ధరించాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన యాదవ కలశ యాత్ర మంగళవారం కనగల్‌కు చేరుకుంది. సంఘం నాయకులు యాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనాతో జరిగిన యుద్ధంలో అమరులైన యాదవ సైనికుల త్యాగాలకు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో లోడంగి గోవర్ధన్ జెట్టి శ్యాంసుందర్, మండలి పరమేష్‌యాదవ్, కడారి క్రిష్ణయ్య, నల్లబోతు యాదగిరి తదితరులు ఉన్నారు.

గర్భిణులు పరీక్షలు చేయించుకోవాలి

శాలిగౌరారం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ప్రతినెలా పరీక్షలు చేయించుకొని పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ సూర్య శిల్ప సూచించారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం అధ్యక్షుడు కల్లూరి నాగరాజుశ్రీలత దంపతులు ఆస్పత్రిలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్‌జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, రాపాక రాజు, డీసీ మెంబర్ డెంకల సత్యనారాయణ, దామెర్ల శ్రీనివాస్, బట్ట చినసైదులు, రాములమ్మ పాల్గొన్నారు.

యాంటీ నార్కోటిక్ ఉత్తమ ట్రైనర్‌గా అంజిరెడ్డి




అంజిరెడ్డి

నార్కట్‌పల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి యాంటీ నార్కోటిక్ బ్యూరో(ఈగల్ ఫోర్స్) సంస్థ ద్వారా ఉత్తమ ట్రైనర్‌గా అవార్డు అందుకున్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో డ్రగ్స్‌పై ప్రజలను వివిధ మార్గాల్లో సేవలందించి చైతన్య పరుస్తున్న వారిని రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసి సత్కరించారు. నార్కట్‌పల్లికి చెందిన గూడూరు అంజిరెడ్డి కూడా టీజీఏఎన్‌బీ డీజీ సందీప్ శాండిల్య, ఎస్పీ సీతారాములు నుంచి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ వ్యవస్థాపకుడు గంపా నాగేశ్వర్‌రావు, వీరమళ్ల శ్రీధర్, డీఎస్పీలు కృష్ణమూర్తి, సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 29.5
కనిష్ఠం 22.0
***

ANDHRAJYOTHY



నల్లగొండ

5

బుధవారం 13 ఆగస్టు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	589.50 (310.5510)	1,86,380	1,86,380
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.22 (4.0)	9,692	13,088
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.062	1,82,656	2,20,121

చికెన్ ధరలు | లైవ్ : రూ.117 | డ్రెస్ : రూ.170 | స్కిన్‌లెస్ : రూ.196



నాగార్జునసాగర్ 18 గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు



కేతేపల్లి మండలంలో మూసీ నీటిని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్



వేములపల్లి మండలంలో అలుగుపోస్తున్న ఆమనగల్ చెరువు

జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. నాగార్జునసాగర్ ఇప్పటికే పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోగా ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో ప్రాజెక్టు 18 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ గరిష్ఠ నీటిమట్టానికి చేరగా, ఎగువ నుంచి వరద వస్తుండటంతో ప్రాజెక్టు నాలుగు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. డిండి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 36 అడుగులు కాగా, 29 అడుగుల మేర నీరు చేరి జలకళను సంతరించుకుంది. 7

రైతులకు నీళ్లివ్వడంపై

మంత్రులకు చిత్తశుద్ధి లేదు

- వందల టీఎంసీలను సముద్రం పాల్జేస్తున్నారు
- గెస్ట్‌హౌస్‌ను క్యాంప్ ఆఫీస్‌గా మార్చడం దురదృష్టకరం
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



ఉదయసముద్రం రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, తదితరులు

నల్లగొండ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లు ఇవ్వడంపై ఉన్న ఆత్రుత జిల్లా రైతాంగంపై లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఉదయ సముద్రం ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పెద్ద మొత్తంలో వరద నీరు వస్తుంటే ఆ నీటితో చెరువు లు, కుంటలు నింపకుండా వందలాది టీఎంసీలు సము ద్రం పాల్జేస్తున్నారని దీనికి ఇద్దరు మంత్రులే కారణమన్నారు. జిల్లాలో సాగునీరు లేక పంటలు ఎండి పోతున్నాయని, ఏఎమ్మార్పీ కింద చివరి ఆయకట్టుకు సాగునీ రు అందడం లేదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీ 15 రోజులకు సమీక్ష నిర్వహించేవారమని, ప్రతీ చెరువులో ఎప్పుడూ నీరు నిల్వ ఉంచేవారమన్నారు. ఏఎమ్మార్పీ ఎత్తిపోతల పథకం కింద డీ-25, 26, 29, 31, 39, 40 డిస్ట్రిబ్యూటర్‌ల కింద 60వేల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత తమ ప్రభుత్వానిది అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కోసం రైతులు ధర్నా చేస్తున్నారని, ధర్నా చేస్తున్న రైతులపై కే సులు పెడుతున్నారని ఆరోపించారు. ఉదయ సముద్రం రిజర్వాయర్‌ను సాగర్ నీటితో నింపడం లేదని, ఇద్దరు మంత్రులు అసమర్థులేనని, నీళ్లు ఇవ్వలేని దద్దమ్మలన్నారు. కృష్ణానది జలకళను సంతరించుకున్నా, చెరువు లు ఎందుకు ఎండిపోతున్నాయని ప్రశ్నించారు. గత ఏడాది కూడా పంటలు ఎండబెట్టారని, తక్షణమే నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలోని గెస్ట్‌హౌస్‌ను మంత్రి వెంకట్‌రెడ్డి తన క్యాంప్ ఆఫీస్‌గా మార్చుకోవడం దురదృష్టకరమన్నారు. ఎస్ఎల్‌బీసీ కూలిపోవడానికి క్షుద్ర పూజలు చేశారని కోమటిరెడ్డి వ్యాఖ్యానించడం తగదని, ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్‌యాదవ్, మాలే శరణ్యారెడ్డి, నిరంజన్‌వలీ, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, అయితగోని యాదయ్య, దేప వెంకట్‌రెడ్డి, తుమ్మల లింగస్వామి, బక్క పిచ్చయ్య, కంచనపల్లి రవీందర్‌రావు, సింగం రాంమోహన్, నల్లగాటి ప్రసన్నరాజ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 7

గొర్రెల స్కామా! అదెక్కడ?



- ఉమ్మడి జిల్లాలో మూలాలు ఉన్నాయంటూ అప్పట్లో ఈడీ ఆరా
- కుండబద్దలు కొట్టినట్లు చెప్పిన కాగ్ నివేదిక
- రూ.18కోట్ల బిల్లును పెండింగ్‌లో పెట్టిన అధికారులు
- తాజాగా రూ.6కోట్ల బిల్లులను చెల్లించిన యంత్రాంగం
- అధికారుల తీరు సర్వత్రా చర్చనీయాంశం

గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో గొర్రె ల స్కామ్ బయటపడింది. నిబంధనలకు విరుద్ధంగా దళారుల నుంచే అధిక మొత్తం లో గొర్రెల యూనిట్లు కొనుగోలు చేయ డం, వాటిని రీసైక్లింగ్ చేయడంతోపాటు నకిలీ ఇన్‌వాయిస్‌లను సృష్టించిన విష యం వెలుగులోకి వచ్చింది. దీంతో రూ.18 కోట్ల బిల్లుల చెల్లింపులు నిలిచాయి. కాగా, రెండు నెలల కిత్రం గుట్టుచప్పుడు కాకుం డా పశుసంవర్ధకశాఖ అధికారులు రూ.6 కోట్ల బిల్లులు చెల్లించడం తాజాగా వెలుగుచూసింది. ఇదిలా ఉంటే ఈడీ, ఏసీబీ విచారించిన గొర్రెల పథకంలో అసలు అక్రమాలే లేవని పశుసంవర్ధకశాఖ అధికారు లు క్లీన్‌చిట్ ఇస్తుండటం చర్చనీయాంశమైంది.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

గత ప్రభుత్వం 2017 నుంచి గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టగా అప్పట్లో ఈ పథకంపై పలు ఆరోపణలు వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి చోటు చేసుకుందన్న ఆరోపణల నేపథ్యంలో ఆ మూలాలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నట్లు అప్పట్లో ఈడీ సైతం ఆరా తీసి విచారణ నిర్వహించింది. కేంద్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ సమాచారం అడగటంతో పాటు 2024, జూన్ 14న మూడు జిల్లాల కలెక్టర్లకు కూడా లేఖలు రాశారు. దీంతో అప్పట్లో అక్రమణలు ఒక్కోటిగా వెలుగులోకి వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో ఎన్ని యూనిట్లు కొనుగోలు చేశారు? ఎన్ని పంపిణీ చేశారు? లబ్ధిదారులు ఎవరు? ఎన్ని కోట్ల బిల్లులు చెల్లించారు? అనే వివరాలు తీసుకున్నారు. ఆ ఫైల్ రాష్ట్ర ప్రభుత్వానికి అటూ నుంచి ఈడీకి కూడా చేరినట్లు అప్పట్లో చర్చ సాగింది. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక్కొక్కరి నుంచి కేవలం 10 నుంచి 12 యూనిట్లు గొర్రెలు మాత్రమే కొనుగోలు చేయాలి. కానీ పశుసంవర్ధకశాఖతో పాటు డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు ఏపీ రాష్ట్రంలోని కర్నూల్, ప్రకాశం జిల్లాతో పాటు కర్నాటక రాష్ట్రంలోని బీదర్‌లో దళారుల నుంచి 150 నుంచి 200 యూనిట్ల గొర్రెలు కొనుగోలు చేశారు. కేవలం 20 మంది దళారుల నుంచి 1,130 యూని ట్లు అంటే 23,730 గొర్రెలు కొనుగోలు చేసి అధికారులు అడ్డంగా దొరికిపోయారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర స్థాయి నుంచి ఓ అధికారి జిల్లా అధికారులకు ఫోన్ చేసి ఫలానా సంస్థ, వ్యక్తుల నుంచి గొర్రెలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడంతో ఈ వ్యవహారం సాగినట్లు సమాచారం.

పెండింగ్ బిల్లులు తాజాగా చెల్లింపు

అక్రమంగా కొనుగోలు చేసిన గొర్రెలకు సంబంధించి రూ.18కోట్ల బిల్లు చెల్లించేందుకు అధికారులు అప్పట్లో దొడ్డిదారిన సమాయత్తమైన నేపథ్యంలో ఆరోపణల నేపథ్యంలో బ్రేక్ పడింది. అయితే నెలల తరబడి బిల్లులను నిలిపిన అధికారులు రెండు నెలల క్రితం రూ.6కోట్లు చెల్లింపులు చేసినట్లు సమాచారం. వారంతా దళారులు కాదని, గొర్రెల యజమానులు అయినందున బిల్లులను చెల్లించామని అధికారులు నివేదిక రూపొందించారు. పశుసంవర్ధకశాఖ అధికారులు ఏకంగా 90శాతం బిల్లులు రూ.6కోట్లు చెల్లించినట్లు చెబుతుండగా, మిగతా డబ్బుల గురించి మాత్రం అధికారుల నుంచి స్పందన లేదు. గతంలో పలు మార్లు రూ.18కోట్ల బిల్లుల ఫైల్‌ను తిప్పి పంపగా, తాజాగా ఏ విధంగా చెల్లింపులు చేశారనే దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత రెండు వారాలుగా..

- మిగతా 8వ పేజీలో...

సమర్థంగా విధులు నిర్వహించాలి



జెండా ఊపి మహిళా బ్లూకోట్స్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): సమాజంలో జరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని మహిళా పోలీస్ సిబ్బంది పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకొని సమర్థంగా విధులు నిర్వహించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బ్లూకోట్స్ విధులను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా పోలీస్ సిబ్బంది పోలీస్‌స్టేషన్లలో రిసెప్షన్, రికార్డు వర్క్సకే పరిమితం కాకుండా అన్ని రకాల విధులు నిర్వహించాలన్నారు. క్రైం, నేరపరిశోధనతో పాటు బందోబస్తులాంటి విధులు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో బాధితులకు భరోసా కల్పించేలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీ శివరాంరెడ్డి, ఏఆర్‌డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్‌బీ సీఐ రాము, టూటౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్ఐ సూర్యప్పనాయుడు, సంతోష్, శ్రీను, మహిళా ఎస్ఐ శ్రావణి, విజయబాయి, తదితరులు పాల్గొన్నారు.

మంగళగౌరిగా ఎల్లమ్మ దర్శనం



మంగళగౌరి అలంకారంలో అమ్మవారు

కనగల్, ఆగస్టు 12: (ఆంధ్రజ్యోతి) మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా అమ్మవారు మంగళగౌరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాతో విశేషంగా అలంకరించి ముఖ్య అర్చకులు మల్లాచారి, శ్రవణాచార్యులు చంద్రహారతి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ప్రదక్షిణ చేశారు. ఆలయంలో కుంకుమ అభిషేక పూజల్లో పాల్గొని అమ్మవారికి చీరసారె ఒడి బియ్యం బోనం నైవేద్యాలను సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. అమ్మవారిని మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ దంపతులు, ఎస్ఐ రాజీవ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): రానున్న 72గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అధికారులు, సిబ్బంది, ప్రజలు రానున్న 72గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి వీలు లేదన్నారు. అన్ని శాఖల్లో సెలవులన్నింటినీ రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తించి అక్కడి నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి తాగునీరు, వసతి, భోజనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు వారి వద్ద ఉండే విపత్తు నిర్వహణ నిధులను వినియోగించాలని, ప్రజలకు సహాయం చేయడానికి వెనుకాడవద్దన్నారు. భారీ వర్షాలతో విద్యుత్ అంతరాయం ఏర్పడినా, ట్రాన్స్‌ఫార్మర్స్, లైన్లు పనిచేయకపోయినా తక్షణమే పునరుద్ధరించేలా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా తాగునీటిశాఖ పర్యవేక్షణ చేయాలన్నారు. పొంగి ప్రవహించే వాగులు, వంకలు, లోలెవెల్ బ్రిడ్జిల వద్ద పోలీసులతో భద్రత ఏర్పాటుచేయాలన్నారు. తెగే ఆస్కారం ఉన్న చెరువులు, కుంటలను ముందే గుర్తించి పటిష్ఠం చేయాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్అండ్‌బీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీజీపీ జితేందర్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా నుంచి కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ్‌అమిత్, దేవరకొండ ఏసీపీ మౌనిక, తదితరులు హాజరయ్యారు.

సహజ పద్ధతుల్లో వ్యవసాయం ఆరోగ్యకరం

జేడీఏ శ్రవణ్‌కుమార్



గుండ్రాంపల్లిలో ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

చిట్యాలరూరల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): యూరియా, డీఏపీ, పురుగు మందులు అధికంగా వినియోగించకుండా సహజ పద్ధతుల్లో సాగుచేయడం ఆరోగ్యకరమని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండ్రాంపల్లి రైతువేదికలో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. అనంతరం స్థానిక పీఏసీఎస్‌లో యూరియా, ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. కార్యాలయంలోని రిజిస్టర్‌ను, బిల్లుబుక్కును తనిఖీ చేశారు. డీసీసీబీ వైస్‌చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ, అధికంగా పురుగు మందులు వాడితే భూమి విషతుల్యమం అవ్వడమేగాక భూసారం తగ్గుతుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయానికి మొగ్గు చూపాలన్నారు. రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేయాలన్నారు. అందుకు ఈ నెల 13తో గడువు ముగుస్తుందన్నారు. రైతువేదికలో ఏఈఓలు అందుబాటులో ఉంటారని, వివరాలు అడిగి తెలుసుకుని దరఖాస్తు చేయాలని సూచించారు. పీఏసీఎస్ కేంద్రాల్లో రైతులకు విక్రయించే యూరియా, ఎరువుల విక్రయాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో, ఈపీవోఎస్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎరువుల కొరత ఉందనే ప్రచారంతో ఆందోళన చెందవద్దని, అవసరమైన మేరకు సరఫరా చేస్తామన్నారు. భూ విస్తీర్ణం ప్రకారం రైతులకు యూరియాను, ఎరువులు ఇవ్వాలని, అదనంగా ఇవ్వొద్దని సూచించారు. ఆయన వెంట గుండ్రాంపల్లి పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఆవుల నాగరాజు యాదవ్, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, పీఏసీఎస్ సీఈవో దంటిక రాజమల్లయ్య, ఏఈవోలు వీణాకుమారి, కృష్ణకుమారి, తదితరులు ఉన్నారు.

ఆ తల్లికి 20 ఏళ్ల జైలు

- మైనర్ కుమార్తెకు బలవంతపు పెళ్లి యత్నం
- ఆమెపై దాడి, అసభ్యకర వీడియోల చిత్రీకరణ
- కాసేపట్లో తుది తీర్పు.. మొదటి నిందితుడు పరార్

14

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీపీవో వెంకయ్య

డీపీవో వెంకయ్య

మునుగోడు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఉత్తమ బోధన అందించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి వెంకయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీచేశారు. మధ్యాహ్న భోజనం, తరగతి గదులు, పరిసరాల శుభ్రతను పరిశీలించి మాట్లాడారు. మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం వడ్డించాలన్నారు. పూర్వ విద్యార్థి పల్లెర్ల శ్రీకాంత్ సహకారంతో తరగతి గదుల్లో బొమ్మలు వేయించాడాన్ని అభినందించారు. ఆయన వెంట ఎంపీడీవో విజయ్ భాస్కర్, ఎంపీవో మహ్మద్ అథర్ పర్వేజ్, హెచ్ఎం భిక్షంగౌడ్, ఉన్నారు.

రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

నల్లగొండ రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు బీజేపీపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉదన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించకుండా బీజేపీకి తలొగ్గారని విమర్శించారు. బీహార్‌లో పెద్ద మొత్తంలో నకిలీ ఓటర్లను సృష్టించి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు. బీసీల రిజర్వేషన్లను రద్దు చేయాలనే బీజేపీ యత్నాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు కొండా వెంకన్న, నలపరాజు సైదులు, కొండ అనురాధ, పోలే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని షీ టీమ్ ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ అన్నారు. షీటీమ్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులకు తమ వివరాలను వెల్లడించొద్దని సూచించారు. చేగొండి మురళీయాదవ్, ఉపేందర్, ముంతాజ్‌బేగం, భవానీ, సీమ పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్ల అందజేత

కొండమల్లేపల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి సహకారంతో బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేఖాశ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని కష్టపడి చదవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వర్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొర్రెల స్కామా! అదెక్కడ?

(5వ పేజీ తరువాయి)

రాష్ట్ర స్థాయిలో గొర్రెల స్కామ్‌పై విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ చెల్లింపులు చర్చకు దారితీసింది. గత ప్రభుత్వం హయాంలో గొర్రెల పథకం నిలిచిన తరువాత మొదటి దశలో ఎన్ని యూనిట్లు పంపిణీ చేశారు? రీసైక్లింగ్ ఎన్ని జరిగాయి? ఏపీ రాష్ట్రం నుంచి కొనుగోలు చేసిన తరువాత తిరిగి ఎన్ని విక్రయించారనే దానిపై అధికారులు విచారణ నిర్వహించడంతోపాటు పోలీస్ కేసులు కూడా నమోదయ్యాయి. రీసైకింగ్ విషయంలో 90 కేసులకు పైగా ఉన్నాయి. అప్పట్లో పలువురు దళారులతో పాటు పశుసంవర్ధకశాఖ ఉద్యోగులపై కూడా ఆరోపణలు వచ్చాయి. కాగితాలపై గొర్రెల లెక్కలు చూపి క్షేత్రస్థాయిలో లక్షల రూపాయలు చేతులు మారాయి. కొంత మంది ఇతర శాఖకు సంబంధించిన ఉద్యోగులు డిప్యుటేషన్ వేయించుకొని ఈ దోపిడీకి పాల్పడినట్లు అప్పట్లో గుసగుసలు వినిపించాయి.

నల్లగొండకు చెందిన అధికారి అరెస్టుతో..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గొర్రెల కొనుగోలు, బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలను కాగ్ నివేదిక సైతం కుండబద్దలు కొట్టింది. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక రైతు నుంచి 10 నుంచి 12 యూనిట్లు మాత్రమే కొనుగోలు చేయాలి. ఉమ్మడి జిల్లాలో మాత్రం అందుకు విరుద్ధంగా దళారుల నుంచి 150 నుంచి 200యూనిట్లు కొనుగోలు చేశారు. అందుకు సంబంధించిన బిల్లులు రూ.18కోట్ల వరకు నిలిపివేసినా, రెండు నెలల క్రితం రూ.6కోట్లు చెల్లించడం వివాదాస్పదమవుతోంది. పశుసంవర్ధకశాఖ మాత్రం వారికి చట్టబద్ధంగా మాత్రమే చెల్లించామని చెబుతోంది. 2024లో నలుగురు అధికారులను ఏసీబీ అధికారులు అరెస్టు చేయగా, వారిలో నల్లగొండ జిల్లాకు చెందిన వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ కూడా ఉన్నారు. ఆయన్ను అదుపులోకి తీసుకున్న అనంతరం పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులు సైతం ఇతర రాష్ట్రాలకు వెళ్లి గొర్రెల అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. తిరిగి వారిని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

1,172 నకిలీ ఇన్‌వాయిస్‌లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,172 నకిలీఇన్‌వాయిస్‌లకు చెల్లింపులు చేసినట్లు కాగ్ నివేదిక వెల్లడించింది. నల్లగొండకు చెందిన వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్‌ను అరెస్టు చేసిన అనంతరం అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో పశుసంవర్ధక శాఖకు చెందిన వారితో పాటు ఉత్సాహవంతులైన వారిని ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకువచ్చి కొనుగోళ్లు చేయించారు. నల్లగొండ జిల్లాలో మూడు శాఖలకు సంబంధించిన అధికారులు పశుసంవర్ధకశాఖకు డిప్యూటేషన్‌పై వెళ్లి దళారుల నుంచి పెద్ద మొత్తంలో గొర్రెల యూనిట్లను కొనుగోలు చేశారు. అయితే వీరిపై విచారణలో కొంత జాప్యం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంతోపాటు ఆటో నెంబర్‌లను ఉపయోగించి డీసీఎంలలో, లారీల్లో గొర్రెలను తరలించినట్లు ఫైల్ రూపొందించిన విషయం వెలుగుచూసింది. ఆటోలు, ద్విచక్ర వాహనాలపై వందల గొర్రెలను ఎలా తరలించారనే దానిపై కూపీ లాగడంతో అసలు స్కామ్ బయటపడింది.

రెండు నెలల క్రితం బిల్లులు చెల్లించాం

గొర్రెల కొనుగోళ్లకు సంబంధించి రెండు నెలల క్రితం రూ.6కోట్లకు పైగా బిల్లులు చెల్లించాం. జిల్లాలో గొర్రెల కొనుగోళ్ల విషయంలో ఎలాంటి అక్రమాలు, అవినీతి చోటు చేసుకోలేదని నిర్ధారించుకున్న తరువాతే 90శాతం బిల్లులు చెల్లించాం. కొంత మంది కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చుకోవడంతో బిల్లులు చెల్లించాం. జిల్లాలో గొర్రెల కొనుగోళ్ల స్కామ్ అనేది లేదు.

డాక్టర్ రమేష్, జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ

రైతు బీమా దరఖాస్తుకు నేడు ఆఖరు

పెద్దఅడిశర్లపల్లి,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): రైతుబీమా రెన్యువల్ గడువు బుధవారంతో ముగియనుంది.రైతులంతా మార్పులు, చేర్పులతో పాటు కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకం పొందిన రైతులు సంబంధిత రైతు వేదికల్లో ఏఈఓల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రావుల పాండు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 59 ఏళ్ల వయసు గలవారు, ఈ నెల 5వ తారీఖు వరకు భూభారతి ద్వా రా పట్టా పాస్‌బుక్ పొందిన రైతులు అర్హులని పేర్కొన్నారు. రైతులు రైతుబీమా దరఖా స్తు ఫారంతో పాటు ఆధార్‌కార్డు,పట్టాదారు పాస్ పుస్తకం, నామినీ ఆధార్‌కార్డు జి రాక్స్‌లు సమీపంలోని ఏఈఓ లేదా రైతు వేదికలో గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని పాండు సూచించారు.

ఎన్‌సీసీ సర్టిఫికెట్ల అందజేత

నాగార్జునసాగర్,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో 2023-25 సంవత్సరానికి ఎన్‌సీసీ పూర్తి చే సుకున్న క్యాడెట్లకు మంగళవారం ప్రిన్సిపాల్ రవి కుమార్ సర్టిఫికెట్లు అంద జేశారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

నాగార్జునసాగర్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి):సాగర్ హిల్‌కాలనీలో బీసీ గురుకుల పాఠశాలలో మంగళవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రంథాలయ వ్యవస్థాపకుడు ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో లైబ్రేరియన్ బాలకృష్ణ, పీ.సంతోష, సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



తుమ్మడంలో మొక్కనాటుతున్న ఎంఈవో , ఉపాధ్యాయులు

నిడమనూరు, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంఈవో లావూరి వెంకన్న అన్నారు. మండలంలోని తుమ్మడం జడ్పీ ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా అటవీ శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కార్యదర్శి గంగుల లింగయ్య, అటవీశాఖ బీట్ అధికారులు విక్రమ్, కవిత, రవీందర్‌రెడ్డి, సైదిరెడ్డి, నాగమణి పాల్గొన్నారు.

● చింతపల్లి : మండలంలోని గొడకొండలోని వేణు గోపాల స్వామి ఆలయ ఆవరణంలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తుయన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ చైర్మన్ అల్వాల జంగయ్యగౌడ్, మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్, మాజీ సర్పంచి అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, ధర్మకర్తలు గ్యార ఉమా యాదయ్య, పూజారి వైద్యుల ప్రవీణ్‌కుమార్ శర్మ, పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో కుర్చీల ఏర్పాటు

మిర్యాలగూడ టౌన్. ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో కుర్చీలు, టేబుళ్లు వేయించారు. కార్యాలయంలో కోసం కుర్చీలు, టేబుళ్లు లేకపోవడంతో ఈ నెల 11న 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనంప్రచురించింది. నెటిజన్లు సైతం ఆంధ్రజ్యోతి కథనాన్ని సోషల్ మీడియా ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మునినిసిపల్ అధికారులు హుటాహుటిన కార్యాలయంలో కుర్చీలు, టేబుళ్లు వేయించారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

దేవరకొండ, వేములపల్లి,డిండి, చింతలపల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ వేడుకలను మంగళవా రం పలు మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ, వేములపల్లి, డిండి, చింతలపల్లి, మండలకేంద్రాల్లో సంఘం జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



లబ్ధిదారులతో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

హాలియా, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మండలంలోని లబ్ధిదారులకు రేషన్‌కార్డులను ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లు పాలించినా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ పాలనలో అర్హులందరికీ రేషన్ కార్డుల అందిస్తామన్నారు. ప్రజల అభీష్టానికి అనుగుణంగా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సాగర్ నియోజకవర్గానికి 11,130 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని, అందులో అనుముల మండలానికి అత్యధికంగా 2,372 కొత్త రేషన్ కార్డులు మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిపించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలని కోరారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, మార్కెట్ కమిటీ చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అంకతి సత్యం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, నారాయణగౌడ్, వెంపటి శ్రీనివాస్, వల్లభరెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, తహసీల్దార్ శాంతిలాల్ ప్రత్యేకాధికారి భిక్షపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే బాలునాయక్



బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని రేకులగడ్డ నుంచి నల్లచలముల వరకు రూ. 1.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ రూ.10లక్షల పెంపు వంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నా రు. రానున్నకాలంలో దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం చిత్రియాల గ్రా మంలోని అంకాలమ్మ జాతర జరుగుతున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట చిత్రియాల మాజీ సర్పంచ్ కాకునూరి రంగయ్య, హరికృష్ణ, గోసుల అనంతగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్యనాయక్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ



దేవరకొండలో మైసమ్మతల్లికి బోనం సమర్పిస్తున్న మహిళలు

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేటలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ మాసం మంగళవారం సందర్భంగా కాలనీలో కొలువుదీరిన బంగారు మైసమ్మ తల్లి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లిన భక్తులు నైవేద్యం బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అమ్మవారికి చీరెలు, సారె పెట్టుకున్నారు. కార్యక్రమంలో నీరుకంటి నారాయణ, కుప్పాల సుబ్బారావు, మానేపల్లి ప్రసాదు, చిలకూరి రమాదేవిశ్యామ్, దొండపు బాబు, వీరయ్య, శివ, శ్రీను పాల్గొన్నారు.

● దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని మద్దెలమ్మ, మైసమ్మ ఆలయాల్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండగను మంగళవారం నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో బోనాలు ఎత్తుకొని అమ్మవారి వద్దకు దేవాలయానికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంప శశికుమార్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు.

యాదవ వీరుల త్యాగాలను గుర్తించాలి



దేవరకొండలో మాట్లాడుతున్న ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్

దేవరకొండ, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): ఇండియా-చైనా మధ్య జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన యాదవ యుద్ధ వీరుల త్యాగాలను గుర్తించాలని యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రెజాంగ్లరాజ్ కలశయాత్ర మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి దేవరకొండకు చేరుకుంది. దేవరకొండ పట్టణ శివారు మద్దెలమ్మ గుడి వద్ద కలశయాత్రకు యాదవ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు భారీగా స్వాగతం పలికారు. అనంతరం యాత్ర బస్టాండ్ మీదుగా కొనసాగింది. ఈసందర్భంగా యాత్రను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ మాట్లాడుతూ ఇండియా - చైనాల మధ్య 1962లో జరిగిన యుద్ధంలో 120 మంది యాదవ యుద్ధ వీరులు వీరమరణం పొందారని అన్నారు.కలశయాత్రకు యాదవ సంఘం నాయకులు స్వాగతం పలికి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో యా దవ నాయకులు సుధాకర్ యాదవ్, లొడంగి గోవర్ధన్ యాదవ్, నక్క వెంకటేష్‌యాదవ్, జాన్‌యాదవ్, ఎస్‌వీటీ, నేతాళ్ల వెంకటేష్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బచ్చనబోయిన వెంకటయ్య యాదవ్ పాల్గొని స్వాగతం పలికారు.

● పెద్దఅడిశర్లపల్లి : రేజంగ్ల రజ్ కలశ యాత్ర మంగళవారం దేవరకొండకు చేరుకుంది. దీంతో యాత్రకు స్వాగతం పలికేందుకు ఉమ్మడి పిఏపల్లి ,గుడిపల్లి మండలాలలోని యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బయలుదేరి రేజంగ్ల రజ్ కలశ యాత్ర స్వాగతం పలికి వారితో కలిసి గుర్రంపోడ్ మండలం వరకు యాత్ర కొనసాగించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, ఉమ్మడి మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, నీలం శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్ పాల్గొన్నారు

ఉద్యోగుల కృషి, పట్టుదలతోనే ఆర్టీసీ డిపోకు లాభాలు



దేవరకొండ ఆర్టీసీ డిపోలో సంబురాల్లో ఆర్టీసీ డీఎం తల్లాడ రమేష్‌బాబు

దేవరకొండ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ ఆర్టీసీ ఉద్యోగుల కృషి, పట్టుదలతోనే రాఖీ పండగ స్పెషల్ ఆపరేషన్ విజయవంతమైందని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు అన్నారు. మంగళవారం దేవరకొండ డిపోలో అసిస్టెంట్ మేనేజర్ సైదులుగౌడ్‌తో కలిసి ఉద్యోగులతో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. దేవరకొండ డిపో ఈనెల 9న రాఖీ పండగ పురస్కరించుకుని రూ.57.80 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. ఓఆర్‌లో 169 సాధించి రాష్ట్రంలో నాలుగవ స్థానం, రిజినల్‌లో మొదటిస్థానంలో నిలిచింద న్నారు. ఉద్యోగుల కృషి, పట్టుదలనే విజయానికి కారణమన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఉద్యోగులను అభినందించారు.

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రయాణ సమయంలో డ్రైవర్లు సేఫ్టీరూల్స్, రెస్పాన్సిబిలిటీ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని రూరల్ సీఐ పీఎన్డీ ప్రసాద్, టూటౌన్ సీఐ సోమనర్సయ్య అన్నారు. మంగళవారం లారీ అసోసియేషన్ భవనంలో లారీ డ్రైవర్లు, గూడూరు గ్రామంలో ప్రజలకు రోడ్డు సేఫ్టీ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం వలన ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చన్నారు. జీబ్రా కాసింగ్‌లున్న ప్రాంతాల్లో వాహనాల వేగం తగ్గించడంతోపాటు గ్రామాల్లో నిర్దిష్ట వేగాన్ని డ్రైవర్లు అనుసరించాలన్నారు. రోడ్డుక్రాసింగ్ సమయాల్లోనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించేందుకు ప్రజలు కనీస అవగాహనతో రోడ్డు క్రాసింగ్ చేయాలన్నారు. అనంతరం పోలీస్ కళాజాత బృందం రోడ్డు సేఫ్టీ నిబంధనలపై కళాప్రదర్శనతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్‌ఐ లక్ష్మయ్య, ట్రాఫిక్ ఎస్‌ఐ చల్లా శ్రీనివాస్, డీటీఆర్‌బీ కేఎం రాజు, లారీ అసోసియేషన్ కార్యదర్శి సురేష్‌రెడ్డి, లారీ డ్రైవర్లు, గూడూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గౌరికుంటతండా పరిశీలన

కొండమల్లేపల్లి, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లగొండ రోడ్డులోని గౌరికుంటతండాలో సోమవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు కురిసిన భారీ వర్షం కారణంగా సుమారుగా 15 ఇళ్లు జలమయమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి సోమవారం రాత్రి దేవరకొండ ఆర్డీవో, కొండమల్లేపల్లి తహశీల్దార్ ఘటనా స్థలాన్ని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా మంగళవారం తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో బాలరాజురెడ్డితో కలిసి తండాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి అబ్బనబోయిన గూడెం మీదుగా వచ్చిన ఈ భారీ వరదను పట్టణంలోని నల్లకుంట, లేదా దోనియాల చెరువులోకి పంపించే విధంగా ప్రణాళిక రూపొందించడానికి సర్వేయర్‌తో కలిసి పరిశీలించారు. వారి వెంట సీనియర్ అసిస్టెంట్ దయాకర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కార్యదర్శి తదితరులున్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

మిర్యాలగూడ టౌన్, పెద్దవూర, చింతపల్లి,డిండి, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని పెద్దమ్మ గుడిలో కుంకుమార్చనకు హిందూ సంఘాల పిలుపుమేరకు బయలుదేరి వెళ్తున్నారన్న సమాచారం మేరకు పలు మండలాల్లో బీజేపీ, వీహెచ్‌పీ నాయకులను పోలీసులు మంగళవారం పెద్దవూర, చింతపల్లి, డిండి ఆయా పార్టీల, సంఘాల నాయకులను ముందుస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా డిండిలో బీజేపీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటీకృష్ణ మాట్లాడుతూ హిందూ సంఘాల పిలుపుమేరకు చేపట్టబోయే కుంకుమార్చన పోలీసులు అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. డిండిలో అరెస్టయిన వారిలో సుంకారు సైదా, వావిల్ల అంజియాదవ్, గాయాల రాఘవేందర్, అమృత్ చింతపల్లిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, శివర్ల రమేష్ యాదవ్, ఎర్ర వెంకటయ్య, బొడ్డు మహేష్ గౌడ్, మొగిలమోని మల్లేష్, బినమోని లింగం, గడ్డి మహేందర్, పెద్దవూరలో ఏరుకొండ నరసింహ పలస రవి, నరేష్ మిర్యాలగూడలో బీజేపీ నాయకులు చిలుకూరి శ్యాం, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి తదితరులు ఉన్నారు

బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

దేవరకొండ, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్ అన్నారు. మంగళవారం దేవరకొండలో జరిగిన బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించి అమలు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీసీ యువకులు సిద్ధం కావాలని కోరారు. అనంతరం బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం దేవరకొండ మండల అధ్యక్షుడిగా బొడ్డుపల్లి సత్యాన్ని నియమించినట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో తోటపల్లి మల్లేష్, ధన్‌రాజ్, పచ్చిపాల మహేష్, కుంభం సిద్దుగౌడ్, గోపిగౌడ్, శివ పాల్గొన్నారు.

చేయూత

కొండమల్లేపల్లి : మండలంలోని జేత్యతండాకు చెందిన కేతావత్ స్రవంతి ఐఐటీ చత్తీస్‌ఘడ్‌లో సీటు సాధించింది. కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. దీతో విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం స్రవంతికి రూ.15వేల ఆర్థిక సహాయం అందించారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మాడ్గులపల్లి, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వంట గదిని, పాఠశాల ఆవరణను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు భోజనం చేసే చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. సిబ్బంది వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరోజన పావని, ఎంఈవో వెంకటమ్మ, పాల్గొన్నారు.

మాత్రల పంపిణీ

నాగార్జునసాగర్, ఆగస్టు12(ఆంధ్రజ్యోతి):నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం నులిపురుగుల నివారణ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాధవి లత మాట్లాడుతూ నులి పురుగులు కడుపులో చేరితే ఆకలి మందగిస్తుందన్నారు. కార్యక్రమలో వైస్ ప్రిన్సిపల్ రఘు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లలిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్: మిర్యాలగూడ: శ్రీనివాస : అతడు /జూనియర్, వెంకటేశ్వర: టు ఫ్రమ్ సో / రాఘవ: కింగ్‌డమ్, విట్రోస్: మహావతార్ నరసింహ, బకాసుర రెస్టారెంట్ దేవరకొండ: మనోజ్ : కింగ్‌డమ్ మైత్రి వెంకటేశ్వర : మహ అవతార్ నర్సింహ